


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 7 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 292 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 27 లక్షల మందికి రైతుబంధు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



2లో..

# మూడు క్లస్టర్లుగా తెలంగాణ

**పారిశ్రామిక అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్-2050**

**రాష్ట్రమంతా పారిశ్రామిక అభివృద్ధి**

**ఫార్మాసిటీలా కొత్తగా ఫార్మా విలేజీలు**


**సోలార్ పవర్ పాలసీకి రూపకల్పన**

**యువత కోసం స్కిల్ యూనివర్సిటీ**

**సీఐఐ ప్రతినిధులతో సీఎం రేవంత్**

మిగతా 2లో..

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):** తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్‌ఆర్) లోపలి ప్రాంతాన్ని అర్బన్ క్లస్టర్‌గా, ఆ తర్వాత రీజినల్ రింగ్‌రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని సెమీ అర్బన్ క్లస్టర్‌గా, రీజనల్ రింగ్‌రోడ్డు తర్వాత చుట్టూ ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా విభజిస్తామని తెలిపారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. శనివారం సచివాలయంలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తుందని పేర్కొన్నారు. వచ్చే పాతికేళ్లనాటికి నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామికవృద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ ప్లాన్-2050కి రూపకల్పన చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో



# ఫిబ్రవరిలో ప్రజల్లోకి కేసీఆర్

వచ్చే నెలనుంచి తెలంగాణ భవన్‌లో ప్రతి కార్యకర్తనూ కలుస్తారు

త్వరలోనే కేసీఆర్ జిల్లాల పర్యటన

గులాబీ కార్యకర్తలకు అండగా ఉంటాం


కాంగ్రెస్ కక్షసాధింపు ఎదుర్కొంటాం

ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదు

పార్టీ సంస్థాగత నిర్మాణం చేస్తాం

మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

మిగతా 2లో..




**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కోలుకుంటున్నారని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వెల్లడించారు. ఫిబ్రవరిలో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతీరోజూ పార్టీ కార్యకర్తలను కలుస్తారని తెలిపారు. త్వరలోనే కేసీఆర్ జిల్లాల పర్యటనలు ఉంటాయని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన పథకాలను రద్దు చేసినంత మాత్రాన, పేర్లు మార్చినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ

## 'ప్రజాపాలన'కు 1.25 కోట్ల దరఖాస్తులు!

ఇందులో ఐదు గ్యారెంటీలకే 1.05 కోట్లు

చివరిరోజు అందినవి మొత్తం 16.90 లక్షలు



2లో

## రేవంత్ రెడ్డితో షర్మిల భేటీ..



2లో

## ఎమ్మెల్సీ స్థానాలకు రెండు ఎన్నికలెందుకు?

కాంగ్రెస్‌కు లబ్ధి చేకూర్చేందుకేనా?

ఈసీని నిలదీసిన బీ వినోద్‌కుమార్




2లో

# హైదరాబాద్‌లో మరిన్ని డంప్ యార్డులు

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):**





హైదరాబాద్ చుట్టూ నాలుగువైపులా నాలుగు డంప్ యార్డులను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. ఈ డంప్ యార్డుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలుష్యాన్ని తగ్గించే విధంగా సిటీకి దూరంగా గతంలో శంషాబాద్, మెదక్ వైపు డంప్ యార్డు సైట్ లను పరిశీలించామని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ చెప్పారు.చెత్త ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని, ఇందుకు గాను టిఎస్ఎస్పీడీసిఎల్ తో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. చెత్తను సాధ్యమైనంతవరకు రీసైకిల్ చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ నగరానికంతటికి జవహర్ నగర్ లో ఒకే డంప్ యార్డు వున్నది. ప్రతి రోజు సుమారు 8వేల టన్నుల చెత్తను జవహర్ నగర్ డంప్ యార్డుకు చేరవేయడం జరుగుతుంది. డంప్ యార్డ్ వల్ల వాయు కాలుష్యం, చెడువాసన వంటి వాటితో చుట్టు ప్రక్కల వుండే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది.

## పేపర్ లీకేజీ కేసు: ఏడుగురికి నాన్ బెయిలబుల్ వారెంట్




**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):** పేపర్ లీకేజీ కేసులో ఏడుగురు నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది నాంపల్లి కోర్టు. శుక్రవారం( జనవరి5) నిందితులను ఎగ్జామినేషన్ కొరకు హాజరు కావాలని కోర్టు ఆదేశించగా..నిందితులు హాజరు కాలేదు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి %ూ17, 18, 23, 25, 27, 28 ,ూ%37 నిందితులు కోర్టు హాజరు కాలేదు. దీంతో నిందితులు వేసిన ఆబ్సెంట్ పిటిషన్ ను నిరాకరిస్తూ వారిపై వారెంట్ జారీ చేసిన నాంపల్లి కోర్టు. వారిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది.

# తెలంగాణలో వెల్ స్పన్ గ్రూప్ పెట్టుబడులు

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):** తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు వెల్‌స్పన్ గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనవరి 6వ తేదీ శనివారం డా బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వెల్‌స్పన్ గ్రూప్ ఛైర్మన్ బి కె గోయెంకా, ఇతర ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు.పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తుందని సీఎం రేవంత్ తెలిపారు. తమ ప్రభుత్వ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వెల్లడించారు.

మిగతా 2 లో..



# కేసీఆర్ సలహాతోనే బండి సంజయ్‌ను తప్పించారు

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):** అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు పథకాలు అమలు చేశామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జనవరి 6వ తేదీ శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణలో ప్రజాపాలన మొదలైందన్నారు. దీనిని బీఆర్ఎస్ ఓవర్చలేకపోతోందని.. సక్సెస్ స్కీంను బీఆర్ఎస్ విమర్శిస్తోందని ఆయన మండిపడ్డారు.మహాలక్ష్మీ స్కీంకు మంచి స్పందన వస్తోందని.. కానీ, బీఆర్ఎస్ ఆటో డ్రైవర్లను బీఆర్ఎస్ రెచ్చగొడుతోందని ఫైర్ అయ్యారు. నెల రోజుల ప్రభుత్వాన్ని 420 అని బద్నాం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి వేర్వేరు కాదని.. కిషన్ రెడ్డి, ముమ్మాటికీ కేసీఆర్ కు బినామీనేనన్నారు. కేసీఆర్ సలహాతోనే బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు చేశారు

# మూడు క్లస్టర్లుగా తెలంగాణ

1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒకలా ఉంటే, 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణలోని అన్ని ప్రాంతా లు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు.

ఫార్మాసిటీ కాదు.. ఫార్మా విలేజీలు
ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని రేవంత్ తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తామని వివరించారు. ఓఆర్ఆర్‌పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని, వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

సోలార్ పవర్ పాలసీ
జహీరాబాద్‌లో ఐటీ, ఫార్మా, హెల్త్‌తోపాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అకడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని సీఎం ఆకాంక్షించారు. రక్షణరంగం, నావికారంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీ రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం తెలిపారు.

35 లక్షలమంది నిరుద్యోగులు
రాష్ట్రంలో ఉన్న దాదాపు 35 లక్షలమంది నిరుద్యోగులను భారంగా భావించడం లేదని, వారిని పరిశ్రమల అభివృద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. యువత నైపుణ్యం సాధించేలా స్కిల్ యూనివర్సిటీలు నెలకొల్పుతామని తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు సీ శేఖర్‌రెడ్డి, అనిల్‌కుమార్, డాక్టర్ మోహన్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, సుచిత్రా కె ఎల్లా, వనిత దాట్ల, రాజు, సంజయ్‌సింగ్, ప్రదీప్ ధోబాలే, శక్తిసాగర్, వై హరీశ్‌చంద్రప్రసాద్, గౌతమ్‌రెడ్డి, వంశీకృష్ణ గద్దం, శివప్రసాద్‌రెడ్డి రాచమల్లు, రామ్, చక్రవర్తి, షేక్ షమీవుద్దీన్, వెంకటగిరి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మరో నాలుగు డంప్‌యార్డ్‌లు
నగరం నాలుగువైపులా జనావాసాలకు దూరంగా నాలుగు డంప్‌యార్డ్‌లు ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్ మొత్తానికి జవహర్‌నగర్‌లో ఒకే ఒక్క డంప్‌యార్డ్ ఉంది. మెట్రోరైల్ రూట్ విస్తరణపై సీఎం మాట్లాడుతూ గతంలో సర్వేచేసిన గౌలిగూడ-ఫలక్‌నుమా-విమానాశ్రయం, ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టు రూట్‌ను ప్రజలు ఎకువగా వినియోగించుకునేందుకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. మూసీనది పరీవాహక ప్రాంతాల్లోని చార్మినార్, గోల్కొండ, సెవెన్‌టూంబ్స్, తారామతి బారాదరి వంటివాటిని అనుసంధానిస్తూ టూరిజం సర్క్యూట్ రూపొందించాలని కోరారు. ఈ ప్రాంతంలో పీపీపీ మోడల్‌లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్టు సీఎం తెలిపారు. .

# ఫిబ్రవరిలో ప్రజల్లోకి కేసీఆర్

సంక్షేమ పాలన కాదనలేనిదని అన్నారు. కిట్ మీద కేసీఆర్ గుర్తును కాంగ్రెస్ ప్రభుత్వం చెరిపేస్తుందని, కేసీఆర్ గుర్తును కేసీఆర్ కిట్ నుంచి తొలిగిస్తారేమో కానీ తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రద్దు.. వాయిదాలు అన్నట్టుగా సాగుతున్నదని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలు సహించం
కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై కేసులు పెట్టి, రౌడీషీట్లు ఓపెన్‌చేసి భయభ్రాంతులకు గురిచేస్తే గులాబీ సైన్యం బెదరదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ విపరీత చర్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేలమంతా బస్సు కట్టుకొని వాలిపోతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆగడాలపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. కార్యకర్తలు, నాయకులను పార్టీ కంటికిరెప్పలా కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ కోసం ఉద్యమంలో రాజీనామాలు చేశామే కానీ రాజీ పడలేదని అన్నారు. కేసులు, జైళ్లు తమకు కొత్తకాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే ఏడాది తిరగకముందే ప్రజలనుంచి తిరుగుబాటు వస్తుందని తెలిసిపోతున్నదని చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంపై, పాలనపై కాంగ్రెస్ పార్టీ చేసిన దుష్ప్రచారం, పార్టీలో అక్కడక్కడా జరిగిన చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఓడిపోయామని పేర్కొన్నారు. అన్నిస్థాయిల పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వచ్చిన సూచనలకు అనుగుణంగా త్వరలో పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నదని, ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా వ్యవహరించి ప్రజల పక్షాన నిలబడుతామని తెలిపారు. పెద్దపల్లితోపాటు రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందేందుకు సమష్టి కృషి, సమన్వయంతో ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.

పార్టీ శ్రేణులెవరూ అధైర్య పడొద్దని, త్వరలో మంచిరోజులు వస్తాయని చెప్పారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ నడుస్తుందని చెప్పారు. సమావేశంలో పార్టీ సెక్రటరీ జనరల్, బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, బోడ జనార్దన్, ఎంపీ వెంకటేశ్‌నేత, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, జడ్పీ చైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్‌సహా జిల్లా పరిషత్తు చైర్మన్లు, చైర్మన్లు, మాజీ చైర్మన్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

అధైర్యపడితే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా?: నిరంజన్‌రెడ్డి
అధైర్యపడితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రె డ్డి పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఆ మాటకొస్తే ప్రపంచంలోనే పార్లమెంటరీ వ్యవస్థలో ఓడిపోని రాజకీయ పార్టీ లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా పరిపాలన సాగించాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో పార్టీని అంతగా పట్టించుకోకపోవడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. జరిగిన నష్టానికి కారణాలు విశ్లేషిస్తూనే భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడంలో స్థితప్రజ్ఞత చూపాల్సిన అవసరం ఉన్నదని, పార్టీ శ్రేణులు అందుకు అనుగుణంగా ఉండాలని సూచించారు.

బీఆర్ఎస్‌ది చారిత్రక పాత్ర: మాజీ స్పీకర్ సిరికొండ
బీఆర్ఎస్ పార్టీది చారిత్రకపాత్ర అని మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ పుట్టిన నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబులాంటి బలమైన నాయకులను కేసీఆర్ ఎదుర్కొని తెలంగాణ వాదాన్ని ద్విగిణీకృతం చేశారని వివరించారు. తెలంగాణ వస్తదో? రాదో? అనే సంశయంతో పార్టీలో చేరేందుకే ముందుకురాని వాతావరణం ఆనాడు ఉండేదని, అలాంటిది కేసీఆర్ దార్శనికత, వ్యూహ చతురత, సుదీర్ఘపోరాటం ఫలితంగా రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణను దేశానికే మార్గదర్శనం చేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టకపోవచ్చుకానీ తెలంగాణ ప్రజల టార్చ్‌బేరర్‌గా కొనసాగుతుందని తెలిపారు.

# హైకోర్టుకు వర్సిటీ భూములొద్దు!

**ఈ నిర్ణయం జీవ వైవిధ్యానికే పెనుముప్పు గా మారుతుంది**
**జంతుజాలం ఆవాసం కోల్పోయే ప్రమాదం**
**నిర్మాణాలతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది**
**మహానగరంలో పచ్చదనం కనుమరుగు ఖాయం**
**అగ్రి బయోడైవర్సిటీ పార్కును పరిరక్షించాల్సిందే**
**పర్యావరణవేత్తలు, పరిశోధకులు, విద్యార్థుల ఆందోళన**
**ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వినతులు**

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):**
'రాష్ట్ర సర్కారు తీసుకున్న నిర్ణయంతో జీవ వైవిధ్యానికే ప్రమాదం వచ్చింది. వందల ఎకరాల్లో హైకోర్టు నిర్మాణానికి పూనుకోవడంతో అరుదైన వృక్ష జాతులు, అంతరించిపోయే జీవజాతులు, అంతకు మించిన వ్యవసాయ పరిశోధనలకు నిలయంగా ఉన్న అగ్రి బయో డైవర్సిటీ పార్కులో జంతుజాలం ఆవాసం కోల్పోనున్నది. ఇన్నాళ్లూ జంతుజాలానికి కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు నిర్మాణలు పుంజుకొంటే పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంద'ని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎంతో అరుదైన జంతు, వృక్ష, జీవ సంపదకు నిలయంగా ఉన్న పార్కును పరిరక్షించుకోవాలని పిలుపునిస్తున్నారు. గడిచిన కొంతకాలంగా ఈ పార్కును అభివృద్ధి చేయడంతోపాటు ఇక్కడి జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కృషి చేసిన సంస్థలతోపాటు వర్సిటీ విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాలు, పర్యావరణ ప్రేమికులు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

స్థలాన్ని వెనక్కి తీసుకోవాలి: వర్సిటీ విద్యార్థులు
తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థలాన్ని వెనక్కి తీసుకోవాలని వర్సిటీ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సచివాలయంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సత్యమూర్తి, జే సురేశ్, వీ సతీశ్, డీ వినయ్, భరత్ తదితరులు వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. క్రాప్ కాలనీలు, విత్తన అభివృద్ధి, వ్యవసాయ అవసరాలు, పరిశోధనలు, అనేక కొత్త రకాల వంగడాలు, ఇతర పర్యావరణపరమైన వాటికి అనువుగా ఉండే ప్రాంతాన్ని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా హైకోర్టుకు కేటాయించడాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ వ్యవసాయ విశ్వవిద్యాలయంతోపాటు హార్టికల్చర్ యూనివర్సిటి కార్యకలాపాలు సాగుతాయని, నిర్మాణ సమయంలో అక్కడి వాతావరణానికి, పర్యావరణానికి ఇబ్బందులు తలెత్తి పరిశోధనలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. నగరంలో అనేకచోట్ల ప్రభుత్వ స్థలాలున్నాయని, హైకోర్టుకు అక్కడ స్థలం కేటాయిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

ఉద్యాన వర్సిటీకి 100 ఎకరాలు కేటాయించండి
నూతన హైకోర్టు నిర్మాణానికిగానూ ఉద్యాన వర్సిటీకి చెందిన 57 ఎకరాలను తీసుకుంటున్న ప్రభుత్వం.. ఆ స్థానంలో యూనివర్సిటీకి 100 ఎకరాల స్థలం కేటాయించాలని ఆ వర్సిటీ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం యూనివర్సిటీ భూమిని హైకోర్టుకు ఇవ్వడంపై చర్చించేందుకుగానూ సమావేశం నిర్వహించారు. పరిశోధనలకు ఉపయోగపడుతున్న భూమిని హైకోర్టుకు కేటాయించడాన్ని తప్పుపట్టారు. ఒకవేళ తప్పక ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడితే ఉద్యాన పరిశోధనలకు ఇబ్బంది రాకుండా ఉండేందుకుగానూ యూనివర్సిటీకి 100 ఎకరాలు కేటాయించాలని కోరారు. హైకోర్టు కేటాయించిన భూమిలో ఉద్యాన యూనివర్సిటీకి చెందిన ఔషధ, సుగంధ ద్రవ్య మొకల పరిశోధన స్థానం, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ పరిశోధన స్థానం, మోడల్ ఆర్చర్డ్, కూరగాయల పరిశోధన స్థానం, ఏఐసీఆర్పీపీ సీమ్‌లతో నడిచే పరిశోధన స్థానం ఉన్నదని చెప్పారు. ప్రత్యేకించి 40 ఏండ్ల నుంచి పరిశోధన చేస్తున్న బహువార్షిక ఔషధ, సుగంధ ద్రవ్య మొక లు, వందలాది జర్మ్ ప్లాజం, అలాగే రైతులకు ఉపయోగపడే నూనెతీత యంత్రాలు, దీనికి తోడు పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల పరిశోధనకు యూజీ బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థుల ఎక్స్‌పీరియన్సియల్ లర్నింగ్ ప్రోగ్రాంకు




సంబంధించిన ఇన్స్ట్రక్షనల్ ఫామ్స్ ఇందులో ఉన్నాయని తెలిపారు. ఒకవేళ యూనివర్సిటీకి అదనపు స్థలం కేటాయించని పక్షంలో ఉద్యాన పరిశోధనలు కుంటుపడుతాయని, ఇది రాష్ట్ర వ్యవసాయరంగంపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఉపసంహరించుకోవాలి: ఏబీవీపీ డిమాండ్
వ్యవసాయ, ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించడం తగదని, ఈ భూ కేటాయింపు జీవోను వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ వర్సిటీ ప్రాంగణంలో హైకోర్టును నిర్మించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్టు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ప్రకటించారు. వ్యవసాయరంగం, రైతులను పటిష్ఠం చేసేందుకు పరిశోధనలు చేస్తున్న ఈ వర్సిటీని కాపాడుకుంటామని, గుంట భూమిని కూడా వదలబోమని తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే పార్కు ఏర్పాటు
రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో 70-80 ఎకరాల పరిధిలో ఆగ్రో ఫారెస్ట్రీ ఉన్నది. 1987లో ఓ పరిశోధన ప్రాజెక్టుగా దీన్ని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ పరిధిలో మరో 130 ఎకరాల్లో అగ్రి బయోడైవర్సిటీ పార్కు ఉన్నది. 2010లో అప్పటి సీఎం రోశయ్య దీన్ని ప్రారంభించారు. వైవిధ్యమైన వృక్షజాతులు, పక్షులు, కీటకాలుసహా అత్యంత అరుదైన జీవజాతులకు ఇది నిలయంగా మారింది. ఏండ్ల తరబడి వాటికి అనువైన పరిస్థితులు కల్పించడం వల్లే ఇవన్నీ ఇక్కడ వృద్ధి చెందాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కాగా, నాడు కాంగ్రెస్ హయాంలో ఏర్పాటైన అగ్రి బయోడైవర్సిటీ పార్కు%‌ెూ% అదే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూపురేఖలు కోల్పోనున్నదని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

కలిసికట్టుగా అభివృద్ధి..
వందల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అగ్రి బయోడైవర్సిటీ పార్కు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందు వచ్చారు. ముఖ్యంగా పార్కులో మౌలిక వసతులు, మొక్కల పెంపకంతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థ నిర్మాణ్ కూడా ముందుకు వచ్చింది. ప్రాజెక్టు అభివృద్ధికి అగ్రి వర్సిటీతో కలిసి నిధులను సమీకరించింది. నిరుడు అగ్రికల్చర్ వర్సిటీతో కలిసి చెరువులు, కుంటల సంరక్షణకు కృషి చేసింది. దాదాపు 300 మొక్క జాతులను పెంచేందుకు సాయమందించినట్టు నిర్మాణ్ సంస్థ ప్రతినిధి తిరుపతి వెల్లడించారు. తాజాగా, కాంగ్రెస్ సర్కారు తీసుకున్న నిర్ణయంతో ఇక్కడి దశాబ్ద కాలంగా అభివృద్ధి చేసిన పర్యావరణానికి ముప్పు వాటిల్లనున్నదని ఆ సంస్థ ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతికి నిలయంగా ఉన్న పదుల ఎకరాల భూముల్లో నిర్మాణ పనులు చేపడితే.. జంతుజాలం ఆవాసం కోల్పోయే ప్రమాదం ఉన్నదని అంటున్నారు. ముఖ్యంగా అరుదైన అతి చిన్న వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారనున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో పచ్చదనం, పర్యావరణమే కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు.

## 'ప్రజాపాలన'కు 1.25 కోట్ల
# దరఖాస్తులు!

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో వివిధ పథకాల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-అభయహస్తం కార్యక్రమం ముగిసింది. గతేడాది డిసెంబరు 27న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. చివరిరోజైన శనివారం నాటికి మొత్తం 1,25,84,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు గ్యారెంటీల కోసం 1,05,91,636 రాగా.. ఇతరత్రా వాటి కోసం 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. ఇక చివరి రోజు ఐదు గ్యారెంటీల కోసం 12,53,235 దరఖాస్తులు, ఇతర అప్లికేషన్లు 4,37,043 రాగా మొత్తం కలిపి 16,90,278 దరఖాస్తులు అధికారులకు అందాయి. చివరిరోజు 603 గ్రామ పంచాయతీలు, 107 మునిసిపాలిటీ, కార్పొరేషన్ల వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించగా.. మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు, 3,623 వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. ఇక సోమవారం నుంచి దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ మొదలుకానుంది. ఇప్పటికే సంబంధిత సిబ్బంది శిక్షణ కూడా పూర్తయింది. ఈనెల 17 వరకు డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సీఎస్ ఇప్పటికే ఆదేశించారు. డేటా ఎంట్రీ పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఎంపిక జరగనుంది.

## ఎమ్మెల్సీ స్థానాలకు రెండు
# ఎన్నికలెందుకు?

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):**
తెలంగాణలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఒకే ఎన్నిక నిర్వహించకుండా రెండు ఎన్నికలు నిర్వహించడంలో ఆంతర్యమేమిటని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ బో యినపల్లి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి తమ ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వీరి స్థానాలను భర్తీ చేయడానికి ఎన్నికల సంఘం రెండు వేర్వేరు నోటిఫికేషన్లు ఇవ్వడం ఎందుకని ఒక ప్రకటనలో నిలదీశారు.

# రేవంత్ రెడ్డితో షర్మిల భేటీ..

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డితో వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. ఇవ్వాల సాయంత్రం సీఎం నివాసానికి వెళ్లిన షర్మిల.. రేవంత్ రెడ్డిని కలిశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లడం విశేషం. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి రేవంత్ రెడ్డిని కలవడంతో.. ఈ సందర్భంగా షర్మిల అభినందనలు తెలిపారు.

అనంతరం తన కొడుకు ఎంగేజ్‌మెంట్, వివాహానికి రావాలని సీఎం రేవంత్ రెడ్డిని షర్మిల ఆహ్వానించారు. త్వరలో టీడీపీ అధినేత చంద్రబాబుతో సైతం షర్మిల భేటీ కానున్నారని సమాచారం. కాగా, షర్మిల కొడుకు రాజారెడ్డి ఎంగేజ్‌మెంట్ తన ప్రియురాలితో ఈ నెల 18వ తేదీన జరగనుండగా.. వివాహం ఫిబ్రవరి 17వ తేదీన జరగనుంది.

# 27 లక్షల మందికి రైతుబంధు

**హైదరాబాద్, జనవరి 6(అక్షరం న్యూస్):**
ఇప్పటిరకు రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల మంది అన్నదాతలకు రైతుబంధు నిధులను జమచేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతుబంధు నిధుల విడుదలపై ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి, వ్యవసాయ శాఖ కార్యదర్శి, డైరెక్టర్‌తో మంత్రి శనివారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 40 శాతం (27 లక్షల) మంది రైతులకు మాత్రమే రైతుబంధు నిధులు జమయ్యాయని అధికారులు వెల్లడించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. యాసంగి సాగు ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతుబంధు సొమ్మును వెంటనే జమచేయాలని ఆదేశించారు. ఈ అంశంపై సంక్రాంతి తరువాత మరోసారి సమీక్ష నిర్వహిస్తానని వెల్లడించారు. ఇటీవల కార్పొరేషన్ల పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల.. కార్పొరేషన్ల పనితీరు వివరాలపై విస్మయం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఒకే రకమైన పనిని వ్యవసాయశాఖకు అనుబంధంగా ఉన్న వేర్వేరు కార్పొరేషన్లు చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ల పని విభజనపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. ఆ తర్వాత కార్పొరేష్ల పనితీరుపై క్షుణ్ణంగా చర్చించి పలు కార్పొరేషన్ల పనుల్లో కోత పెట్టనున్నట్టు సమాచారం. ప్రతి కార్పొరేషన్ సొంత ఆదాయ మార్గాలను అన్వేషించాలని, ఇందుకోసం ఇతర వ్యాపారాలను కూడా నిర్వహించాలని ఆదేశించినట్టు తెలిసింది.

## తెలంగాణలో వెల్ స్పన్ గ్రూప్
# పెట్టుబడులు

వెల్‌స్పన్ గ్రూప్ చైర్మన్ బికె గోయెంకా మాట్లాడుతూ.. తమ కంపెనీ భవిష్యత్తులో చందన్‌వెల్లి పారిశ్రామికవాడలో ప్రారంభించబడిన ఐటీ సేవలలో రూ.250 కోట్ల పెట్టుబడి పెడతామని చెప్పారు. ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలలో ఐటి రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు, వికారాబాద్, అదిలాబాద్ జిల్లాల్లోని యువతకు ఐటీ ఉద్యోగాలను కల్పించేందుకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, సిఎం ఓఎస్డీ అజిత్ రెడ్డి, వెల్‌స్పన్ గ్రూప్ హెడ్ (కార్పొరేట్ వ్యవహారాలు) చింతన్ థాకర్, భార్గవ మొవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు షాక్.. ఫిబ్రవరి 1 నుంచి కేబుల్ బిల్లు తడిసి మోపెడు..!



ఇంట్లో ఉన్నప్పుడు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం.. రోజువారీ వార్తలు, ఇతర సమాచారం కోసం టీవీ చానెళ్లు వీక్షిస్తుంటాం.. కరోనా మహమ్మారితో సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌ల కాలం వచ్చేసింది. కరోనా వేళ అందరూ వర్క్ ఫ్రం హోం కింద పని చేయడం, లెర్నింగ్ ఫ్రం హోం ద్వారా పాఠాల బోధన అంతా ఆన్ లైన్ లోనే సాగింది. ఆ టైంలోనే అన్ని టీవీ చానెళ్లు మొబైల్ ఫోన్లలో కొన్ని కార్యక్రమాలు ఫ్రీగా అందుబాటులోకి తెచ్చాయి. కానీ, ఇప్పుడు కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోయి సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ధరలతోపాటు కంటెంట్ ఖర్చులు పెరిగి పోవడంతో ఆయా టీవీ చానెళ్ల సంస్థలకు ఖర్చులు ఎక్కువయ్యాయి. వాటిని వినియోగదారులపై మోపేందుకు బ్రాడ్ కాస్టర్లు సిద్ధం అయ్యాయి. దేశంలోని ప్రముఖ బ్రాడ్ కాస్టింగ్ సంస్థల్లో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్, సోనీ పిక్చర్స్ నెట్ వర్క్స్ ఇండియా, వయాకాం 18 సంస్థలు తమ ఖాతాదారుల నెలవారీ టీవీ బిల్లులు పెంచుతున్నట్లు ప్రకటించాయి.
భారీగా స్పోర్ట్స్ ఈవెంట్లు ప్రసారం చేసే నెట్ వర్క్ 18, వయాకాం18 డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఇండియా కాస్ట్.. తమ కస్టమర్లపై చానెళ్ల సబ్ స్క్రిప్షన్ చార్జీ 20-25 శాతానికి పెంచనున్నట్లు ప్రకటించాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ 9-10 శాతం, సోనీ 10-11 శాతం పెంచుతున్నట్లు తెలిపింది. డిస్నీ స్టార్ ఎంత చార్జీ పెంచుతున్నట్లు వెల్లడించలేదు. ప్రతిపాదిత చార్జీల పెంపుపై రిఫరెన్స్ ఇంటర్ కనెక్ట్ ఆఫర్ (ఆర్ఐఓ)లో ప్రచురించిన 30 రోజుల తర్వాత పెంచిన సబ్‌స్క్రిప్షన్ చార్జీలు అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి బ్రాడ్ కాస్టర్ల సబ్‌స్క్రిప్షన్ చార్జీలు పెరగనున్నాయి.

# గ్రామాలలో పటిష్టంగా పారిశుద్ధ్య నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి
-సెగ్రిగేషన్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించాలి
-పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఒ ప్రత్యేక శ్రద్ధ వహించాలి
-ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -06: అక్షరం న్యూస్**

మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పర్యటించి గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు.పరిసరాల పరిశుభ్రత, గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పంచాయతీ ప్రథమ కర్తవ్యంగా విధులు నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని, సెగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ పిట్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతిరోజు గ్రామంలో మల్టీ లెవల్ వర్కర్లను వినియోగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, గ్రామంలోని పరిశుభ్రత పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలోని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ఎంపీడీవో, ఎంపిఓలు పర్యవేక్షణ చేయాలని, ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య పనులు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో మురికి నీటి నిర్వహణ, మానవ మలం నిర్వహణ, పారిశుధ్యంపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, అవసరమైన మేర సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి గ్రామంలో నిర్వహిస్తున్న



పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంటి ముందు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్, గ్రామంలో పండిస్తున్న పంట వివరాలను, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎన్. శిరీష, ఎం.పి.డి.ఓ. శ్రీనివాసమూర్తి, ఏ.పీ.ఓ. అనిల్ రెడ్డి, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా పక్కా కార్యాచరణ అమలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రస్తుత విద్యార్థుల ప్రమాణాలపై వాస్తవిక నివేదికలు తయారు చేయాలి**
**ప్రతి పాఠ్యాంశాన్ని అత్యుత్తమ బోధన విధానాలతో బోధించాలి**
**వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**
**మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో తప్పనిసరిగా అందించాలి**
**రైస్ రీసైక్లింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు**
**తొలి మెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాల పై విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -06 అక్షరం న్యూస్**

పాఠశాలల్లో చదివే ప్రతి ప్రాథమిక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా పక్కా కార్యాచరణ అమలు చేయాలని, వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ప్రమాణాలు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తొలి మెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాల పై ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఒక మంచి సమాజం, దేశం నిర్మాణం కావాలంటే అందులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదని, దీనిని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని వారి విధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ కోరారుప్రభుత్వ పాఠశాలల పట్ల గత కొంతకాలంగా ప్రజలలో వచ్చిన విముఖత తొలగించే దిశగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, దశల వారీగా పాఠశాలల్లో అవసరమైన వసతుల కల్పన చేపడుతున్నామని, ప్రస్తుతం పాఠశాలలకు అత్యవసర పనులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టరేట్ లో అందుబాటులో ఉన్న నిధుల మేరకు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అత్యంత అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే మంచి మౌళిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, పాఠశాలలో చదివే విద్యార్థులపై మనం అధిక శ్రద్ధ కనబరుస్తు, తల్లిదండ్రుల విశ్వాసాన్ని గెలుపొందే దిశగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో కనీస విద్యా ప్రమాణాలు అందించే దిశగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మంచి ఫలితాలు అందిస్తుందని, జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రమాణాలు మెరుగు పరిచేందుకు మరింత విస్తృతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి బేస్ లైన్ పరీక్ష నిర్వహించి వారి విద్యా ప్రమాణాలపై వాస్తవిక నివేదికలు తయారు చేసి, వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి పాఠ్యాంశాలు, తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, బేసిక్స్, గణితం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగాగమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు, దానిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరయ్యే విధంగా చూడాలని, తరగతి గదిలో విద్యార్థులకు బోధిస్తున్న నూతన విధానాలను వివరిస్తూ తల్లిదండ్రులకు డెమో క్లాస్ నిర్వహించాలని అన్నారు. ప్రతి తరగతి గదిలో విద్యార్థుల తల్లిదండ్రుల నెంబర్లతో వాట్సప్ గ్రూప్ తయారుచేసి , పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శన (పాటలు పాడటం, క్రీడలు, కవితలు చెప్పడం, పాఠ్యాంశాలు చదవడం, తదితర) వీడియో లను సదరు గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు.వాట్సాప్ గ్రూప్ లో ప్రతి విద్యార్థికి సంబంధించిన వీడియోలను పోస్ట్ చేయాలని, మనం విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధ తల్లిదండ్రులకు పూర్తిగా అర్థమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని, 10 నుంచి 15 మంది విద్యార్థులకు ఒక టీచర్ ను ఇంచార్జీ గా నియమించి వారు పరీక్షకు సన్నద్ధమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు.ప్రతిరోజు ఉపాధ్యాయులు వారు ఇంచార్జ్ గా ఉన్న విద్యార్థుల ఇంటికి ఉదయం ఫోన్ చేసి వారు ఇంటి వద్ద పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని ఇంట్లో వారు చదువుకునేందుకు ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని సూచించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థుల ఇంటికి జిల్లా యంత్రాంగం నుంచి ఫోన్ చేసి సన్నద్ధతను గుర్తు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలలో మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులతో కాస్త సమయం జిల్లా అధికారులు గడపాలని లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం చేపట్టామని, జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో బియ్యం నాణ్యత సరిగ్గా లేదని నివేదికలు వస్తున్నాయని, పాఠశాలకు సరఫరా చేసే సన్న బియ్యం తప్పనిసరిగా మధ్యాహ్న భోజనానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పాఠశాలలకు సన్న బియ్యం డోర్ డెలివరీ చేసే విధంగా పౌర సరఫరాల శాఖను, సంబంధిత రవాణా కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామని, బియ్యం తీసుకునే సమయంలో వాటి నాణ్యతను పరిశీలించా లని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు వచ్చే సన్న బియ్యం రీసైక్లింగ్ చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, రైస్ రీసైక్లింగ్ ప్రక్రియ ఎక్కడా జరగకుండా ప్రధానోపాధ్యా యులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన పాఠశాలల్లో తీసుకున్న చర్యల గురించి ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించారు. గత సంవత్సరం అత్యల్పంగా ఫలితాలు వచ్చిన పాఠశాలలో ఈ సంవత్సరం మెరుగైన ఫలితాల సాధన కోసం తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం, జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన మంథని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే ఆదిత్య తేజ అనే విద్యార్థిని కలెక్టర్ ప్రశంసించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సమగ్ర శిక్ష, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి 4 నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ

**-మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ**
**-ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి దేవసేన**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 6 అక్షరం న్యూస్**

గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు.శనివారం ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామంలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవసేన ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ గ్రామ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రజా పాలన కార్యక్రమానికి దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో ప్రజా పాలనఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి ముచ్చటించి వారు దరఖాస్తు చేసుకున్న పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి శ్రీ దేవసేన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు పెద్దపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా రెండున్నర సంవత్సరాల పాటు తాను పనిచేయడం తన కెరియర్లో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, పెద్దపల్లి జిల్లా ప్రజల నుంచి అద్భుతమైన ప్రేమ, సహకారం తనకు లభించాయని ఆమె గతంలో కలెక్టర్ గా చేసినప్పటి జ్ఞాపకాలను గుర్తు చేశారు.గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేసే దిశగా దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులలో సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిందని, ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుత స్పందన లభించిందని, గ్యారంటీ పథకాలపై మంచి అవగాహనతో ప్రజలు వారికి అవసరమైన పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేసి, నిర్దిష్ట ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను ఎంపిక చేసి పథకాలను అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు.మహిళల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, మహిళల కోసమే ప్రత్యేకంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, నెలకు 2500 రూపాయల సహాయం వంటి గ్యారెంటీ పథకాలను చేపడుతుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి సైతం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంచి స్పందన కనబరచారని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారు మాట్లాడుతూ ప్రజలకు పథకాలను అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగమే గ్రామాల్లో ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులలో ప్రతి పథకానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ప్రకారం అర్హులకు అమలు చేస్తామని అన్నారు. నూతన రేషన్ కార్డుల కోసం సైతం ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల కాగితంపై దరఖాస్తు సమర్పించాలని, రేషన్ కార్డు దరఖాస్తులు, ఇతర దరఖాస్తుల సమర్పణ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. గ్యారెంటీ పథకాల అమలు, ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పించ వచ్చని, ప్రజలు వారి పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకు వచ్చి వారి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, దశల వారీగా అర్హులకు లబ్ధి చేకూరుతుందని, ముందు వరుసలో అత్యంత నిరుపేదలకు ఇండ్ల మంజూరు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించే సమయంలో తప్పనిసరిగా ఇంటి మీటర్ నెంబర్ నమోదు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 రూపాయల సహాయం చేయడం జరుగుతుందని, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని, మహిళలు తమ గ్యాస్ సిలిండర్ కంపెనీ పేరు, గ్యాస్ నెంబర్ నమోదు చేయాలని ఎమ్మెల్యే తెలిపారురైతు భరోసా కార్యక్రమం క్రింద రైతులకు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం చేస్తామని దీనికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని, చేయూత కార్యక్రమం క్రింద పెన్షన్ దారులకు 4000 పెన్షన్ మంజూరు చేస్తామని, నూతన పెన్షన్ దారులు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలులో ఎట్టి పరిస్థితిలో అవినీతికి ఆస్కారం ఉండదని, ప్రభుత్వ పథకాలను అర్హులకు దశల వారీగా పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి జిల్లా పంచాయతీ అధికారి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా అభయహస్తం అమలు చేస్తాం.

**పథకాల అమలులో అవినీతికి తావులేదు.**
**అర్హులందరికీ దశలవారీగా గ్యారంటీ పథకాలు.**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.**



**పెద్దపల్లి రూరల్ జనవరి 6 అక్షరం న్యూస్**

పారదర్శకంగా అభయహస్తం పథకం అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి మండలం నిట్టూరు, నిమ్మనపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సంక్షేమ, ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావులేకుండా అర్హులైన వారికి అందిస్తామని అన్నారు. దశలవారీగా 6 గ్యారంటి పథకాలు అర్హులైన వారందరికీ అందించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే ఐదు ఏళ్లలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ముందు వరుసలో అత్యంత నిరుపేదలకు ఇండ్ల మంజూరు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ. 2500 సహాయం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. చేయూత పథకం ద్వారా రూ 4 వేలు పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. అభయహస్తం అమలుకు ప్రభుత్వం గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించమని, దరఖాస్తు వివరాలు ఆన్ లైన్ లో నమోదు తర్వాత లబ్దిదారుల గుర్తింపు జరుగుతుందని అన్నారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పక్కాగా ప్రతీ హామీని అమలు చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దొంతి రాజయ్య, పెరుక రుషిత రాజేందర్,గిరెనేని సంపత్ రావు, ఎనగందుల నారాయణ,ఎనగందుల ప్రదీప్, మదరపు అంజన్ రావు, కట్కూరి సుధాకర్ రెడ్డి,పల్లేర్ల అంజి, వెలుపుల శ్రీనివాస్, గిరెనేని గోపాల్ రావు, శ్యామ్ రావు, ఆకుల శ్రీనివాస్, తూముల కంకాయ్, కుమార్, మాంకలి శ్రావణ్, నిర్జాన్, జెంజిరాల రమేశ్, సంపత్ రెడ్డి, శ్రీకాంత్, బోగ మహేందర్, షెంకర, విఠల్ మరియు తదితులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ వైద్యాధికారి,ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-6 అక్షరం న్యూస్**

జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జాతీయ ఆరోగ్య మిషన్ పథకం ద్వారా జిల్లాలోని పల్లె దవాఖానాలలో ఖాళీగా ఉన్న (3) ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు, బస్తీ దవాఖానాలలో ఖాళీగా ఉన్న (2) మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు లిజనవరి 12న ఉదయం 10 గంటలకు డి.ఎం. అండ్ హెచ్.ఓ. కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూలి నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు ఎం.బి.బి.ఎస్., బి.ఏ.ఎం.ఎస్., బి.ఎస్సీ నర్సింగ్, జి.ఎన్.ఎం బ్రిడ్జ్ కోర్స్ తో పూర్తి చేసిన వారు (%వీదీదీ% వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును), బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కేవలం ఎం.బి.బి.ఎస్. పూర్తి అయిన వారు మాత్రమే అర్హులని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, సంబంధిత కౌన్సిల్ రిజిస్ట్రేషన్, కులం సర్టిఫికేట్, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్స్ తో కూడిన ఒక సెట్ జిరాక్స్, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు హాజరు కావాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## 11న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -06 అక్షరం న్యూస్**

జనవరి 11న గురువారం రోజున జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 11న ఉదయం 10-30 గంటలకు రామగుండం ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. ఆ ప్రకటనలో కోరారు.

## బీసి ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా చెన్నబోయిన కుమారస్వామి



**కరీంనగర్/సైదాపూర్,జనవరి06(అక్షరం న్యూస్):**



తెలగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ గా సైదపూర్ లోపనిచేస్తున్న చెన్నబోయిన కుమారస్వామి బీసి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనట్లుతెలంగాణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.తన ఎన్నిక కు సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రాజు రాష్ట్ర ఉపద్యక్షులు కిసాన్ పటేల్ ముఖ్య సలహాదారు శ్రీనివాస్ గౌడ్ లకు కుమారస్వామి కృజ్ఞతలు తెలిపారు.పలువురు చెన్నబోయిన కుమారస్వామి కి శుభాకాంక్షలు తెలిపారు.

## జనవరి 8న జిల్లా కలెక్టరేట్, రామగుండం మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజావాణి

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -06 అక్షరం న్యూస్**

జనవరి 8న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు రామగుండం మునిసిపల్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు.ప్రజలు జిల్లా కేంద్రంలో, రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో హాజరవ్వాలని, తమ కార్యాలయంలోని రెండవ శ్రేణి అధికారులను రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమానికి పంపాలని, జనవరి 8న ఉదయం 10 గంటల నుండి ప్రజావాణిలో అధికారులు అందుబాలో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మా ప్రయోగించిన ఏపీ ప్రభుత్వ చర్యను ఖండించండి.

### ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే విశ్వనాథ్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 6/అక్షరం న్యూస్:**

రాష్ట్రంలో లక్ష మందికి పైగా అంగన్‌వాడీ వర్కర్లు 26 రోజులుగా చేస్తున్న సమ్మెను నిషేధిస్తూ ఎస్మా ప్రయోగించి,నిషేధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యను ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే విశ్వనాథ్,పెద్దపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కె విశ్వనాథ్ మాట్లాడుతూ ఈ మొత్తం మహిళా శ్రామిక శక్తి కఠోరంగా దోపిడీకి గురవుతోంది. వాస్తవానికి వారికి ప్రభుత్వ ఉద్యోగుల హోదాను కల్పించాలి.కానీ,వారికి అరకొర జీతం,పరిమిత వైద్య సదుపాయాలు అందిస్తున్నారు.వారు తమ హక్కుల ను కూడా కోల్పోతున్నారు.వారి డిమాండ్ల వెనుక ఉన్న న్యాయాన్ని తిరస్కరించలేనందున,వారి గొంతును తగ్గించడమే ఏపీ ప్రభుత్వ ఎత్తుగడ లక్ష్యం. ఐఎఫ్‌టీయూ,సీఐటీయూ,ఏఐటీయూసీ సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తమ నిజమైన డిమాండ్లపై డిసెంబర్ 12 నుంచి సమ్మె చేస్తున్నారు.వారు అనేక భారీ ప్రదర్శనలు నిర్వహించారు.పోలీసు చర్యలను సైతం ధైర్యంగా ఎదుర్కొన్నారు.అయితే ఆంధ్రా ప్రభుత్వం స్వల్ప డిమాండ్లను అంగీకరించినప్పటికీ, వేతన సవరణ కోసం చాలా తార్కికమైన డిమాండ్‌ను మాత్రం అంగీకరించడానికి సిద్ధంగా లేదు.మహిళా కార్మికులను ఇరుకున పెట్టేందుకు రెండు మూడు దఫాలుగా చర్చలు జరిపి డ్రామా ఆడిందన్నారు.దాని ప్రయత్నాలు విఫలమయ్యాయని గుర్తించినప్పుడు, అది ఈ క్రూరమైన కార్మిక వ్యతిరేక పరికరాన్ని ఉపయోగించడం ప్రారంభించింది.
దేశమంతటా,ఇతర ప్రభుత్వ అధికారులందరూ తమను తాము సురక్షితంగా ఉంచుకున్న కరోనా కాలంలో ప్రజలతోనే ఉండిపోయిన అంగన్‌వాడీ వర్కర్ల కంటే మహిళలు పిల్లల అవసరాల గురించి ఎవరికీ ఎక్కువ అవగాహన లేదు.ఇప్పుడు పిల్లల బాధల పేరుతో ఈ కార్మికులపై ఎస్మా ప్రయోగించడం




క్రూరమైన హాస్యం! ఈ మహిళా కార్మికులు రాష్ట్రంలోని చిన్నారులకు, మహిళలకు అరకొర జీతానికి సేవలందిస్తున్నారు.ఏపీ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యను ఐఎఫ్‌టీయూ ఖండిస్తోంది. ఏపీ లోని అంగన్‌వాడీ వర్కర్లకు సంఘీభావంగా ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఐ ఎఫ్ టి య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.విశ్వనాథ్,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ,ప్రసాద్,సంపత్, రమేష్,ఐలయ్య,కాషీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 8న జిల్లా కలెక్టరేట్, రామగుండం మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజావాణి

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -06 అక్షరం న్యూస్**

జనవరి 8న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు రామగుండం మునిసిపల్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు.ప్రజలు జిల్లా కేంద్రంలో, రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో హాజరవ్వాలని, తమ కార్యాలయంలోని రెండవ శ్రేణి అధికారులను రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమానికి పంపాలని, జనవరి 8న ఉదయం 10 గంటల నుండి ప్రజావాణిలో అధికారులు అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జనవరి 06/అక్షరం న్యూస్ :**

జిల్లా నూతన ఎస్పీగా బి.రోహిత్ రాజు బాధ్యతలు చేపట్టారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న రోహిత్ రాజు ఎస్పీ డా.వినీత్.జి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు నూతన ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. 2018 బ్యాచ్ నకు చెందిన రోహిత్ రాజు ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా పని చేస్తూ పదోన్నతిపై గ్రేహౌండ్స్ ఎస్పీగా బదిలీ అయ్యారు. 2023 నవంబర్ నెలలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## వేగంగా సాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 6:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల్లో గత ఎనిమిది రోజుల నుండి ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాసు లు ఆన్లైన్ నమోదు ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండల కేంద్రంలోని సెం యింట్ అల్ఫాన్సెస్ పాఠశాలలో అధికారులు నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని ఎం పిడివో ఎండి.హాషీం శనివారం పర్యవేక్షించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో హాషీం మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఆన్లైన్ చేస్తామని. మండలంలో 18387 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో జనరల్ కొత్త రేషన్ కార్డులతో పాటు బాలబాలికల పేరు నమోదుకు సంబంధించి 2609 దరఖాస్తులు వచ్చాయని తెలి పారు. మండలంలోని 36 గ్రామాలలో 13602 కుటుంబాలకు సంబంధించి ప్రజాపాలనలో వచ్చిన అన్ని దరఖాస్తులను 13 కంప్యూటర్ల ద్వారా ఆన్లైన్ చేయడానికి 48 మంది సిబ్బంది పని చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి, యుగంధర్, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు,ప్రత్యేక అధికారులుధనరాజ్,శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, ఈసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ‘పల్లె వెలుగు’ఎక్కడ?

**గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి**

రాజన్న సిరిసిల్లజిల్లా/గంభీరావుపేట/జనవరి6(అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది కానీ,గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామం ఆర్టీసీ బస్సుకు నోచుకోవడం లేదు గ్రామం నుండి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు కాలేజీలకు వెళ్లడానికి ప్రైవేట్ వాహనాలు దిక్కవుతున్నాయి ప్రైవేట్ వాహనాలు కూడా సమయానికి ఉండకపోవడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుంది.మారుమూల ప్రాంతం కావడంతో రోజు కూలి పనికి వివిధ గ్రామాలకు వెళ్తుంటారు బస్సు సౌకర్యం లేకపోవడం కూలి చేసుకునే వారికి ఇటు మహిళలకు ఇబ్బందికరంగా మారింది.పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న బస్సు సౌకర్యం కల్పించడం లేదు ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణం కల్పించినప్పటికీ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు

## గంజాయి కేసులలో నిందితులైన ఆ ఏడుగురు బైండోవర్

- భవిష్యత్తులో తప్పులు చేయకుండా ముందస్తుగా చర్యలు
- రామగుండం పోలీసు కమిషనర్







**మంచిర్యాలబ్యూరో,జనవరి6,(అక్షరం న్యూస్):**

రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాలు మేరకు ఆ కమీషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలన ప్రధాన ధ్యేయంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు గోదావరిఖని-1 టౌన్ పోలీస్ స్టేషన్,మంచిర్యాల,బెల్లంపల్లి-1 టౌన్,చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులుగా ఉన్నా ఏడుగురిని శనివారం బైండోవర్ చేశారు.దాంట్లో చూస్తే..1) ఎల్పుల సాయి చందర్-మంచిర్యాల,2)ఎస్.కె. జమీర్-బెల్లంపల్లి,3)జాడి సాయి పవన్- చెన్నూరు,4)ఎండీ.అన్వర్- గోదావరిఖని,5)గుజ్జుల సాయి తేజ-గోదావరిఖని,6) భీముల ఏబేబుల అంజి ఏఆంజనేయులు-గోదావరిఖని,మరొక నిందుతున్ని ఆ రోజు పట్టుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ లలో అప్పగించారు.ఆ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వీళ్లు భవిష్యత్తులో తిరిగి తప్పు చేయకుండా ముందస్తుగా చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నట్లు,మరోమారు గంజాయి అక్రమ రవాణాకి పాల్పడితే జైలు శిక్షను ఎదుర్కోవలసి ఉంటుందని సిపి హెచ్చరించారు.

## ఆర్కే-1ఏ గని వద్ద సమ్మక్క-సారలమ్మ జాతరపై అధికారులతో సమావేశం

### మందమర్రి జీఎం ఏ.మనోహర్

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి6, (అక్షరం న్యూస్): జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే ఒకటి-ఏ గని వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరపై శనివారం సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ ఆధ్వర్యంలో ఎట్టకేలకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ క్రమంలో చూస్తే..మందమర్రి జి.ఎం సమక్షంలో జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆరోజు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో వచ్చేనెల 21ఫిబ్రవరి 2024 నుంచి 24ఫిబ్రవరి.2024 వరకు మూతబడిన ఆర్కే-1ఏ సింగరేణి భూగర్భ గని సమీపంలోని పాలవాగు వద్ద గల సమ్మక్క గద్దెల వద్ద నిర్వహించబోయే ఆ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను గురించి అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆ నేపథ్యంలోనే జాతర కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు ఆ జాతర ఏర్పాట్ల గురించి అధికారులకు జిఎం తగిన విధంగా సలహాలు సూచనలు చేశారు.ఆ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఎస్ఓటు జిఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,డీజీఎం ఐఈడి రాజన్న,డీజీఎం సివిల్ శ్రీనివాసులు,కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## మడక లో వికాసి భారత్ సంకల్పయాత్ర.




**. ఓదెల/పెద్దపల్లి కనవరి 06(అక్షరం న్యూస్)**

శనివారం ఓదెల మండలం మడక గ్రామంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల కార్యక్రమంలో వికాసి భరత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామంలోని గ్రామపంచాయతీల వద్ద ప్రచార రథంలోని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీడియోను గ్రామస్తులు తిలకించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి హాజరై భారత ప్రధానమంత్రి మోడీ భారతదేశంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో 100% మరుగుదొడ్లు పూర్తి అయ్యాయని అన్నారు, కిసాన్ నిధి ద్వారా రైతులకు సంవత్సరానికి 6000 అందిస్తున్నారని అదే విధంగా ఉజ్వల గ్యాస్ ద్వారా సబ్సిడీ అందిస్తున్నారని, తపాలా కార్యాలయం మహిళల లు 10 సంవత్సరాల పిల్లలకు నెలకు ?1000 డిపాజిట్ చేయడం వలన పిల్లలను 21 సంవత్సరాల వరకు ఐదు లక్షలు అందిస్తారని అన్నారు మోడీ ప్రతి పేదవారికి ఉజ్వల గ్యాస్ పథకంలో ఉన్న ప్రతి వారికి సబ్సిడీ అందిస్తున్నారని ఉపాధి హామీ పథకం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వారు చేసిన పనికి వేతనము ఈ నెల నుండి వారి ఖాతాలో జమ అవుతుంది ఇంకా మరెన్నో పథకాలు అమలు చేస్తున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సురేందర్, ఎంపీటీసీ నోముల పద్మావతి, ఆవుల ముత్తయ్య డాక్టర్ పద్మావతి, ఏఎన్ఎం 1 అనసూర్య, ఏఎన్ఎం శ్రీలత అంగన్వాడీ టీచర్ మాధవి లత, ఆశ వర్కర్ సుజాత, రజిత, ఆరోగ్య మిత్ర శైలజ,బిజెపి మండల ఉపాధ్యక్షులు సతీష్, నరసింహ చారి, నోముల వెంకట్ రెడ్డి, కొంపల్లి ఓం ప్రకాష్, పంచాయతీ సిబ్బంది, గోశిక తిరుపతి. గ్రామస్తు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తలసేమియా వ్యాధిగ్రస్తుల మందుల కోసం పదివేలు సహాయం

### హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్ మేనేజర్ నేవెళ్ల రాజు-స్టాఫ్



**మంచిర్యాలబ్యూరో,జనవరి6,(అక్షరం న్యూస్)**

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల మెయిన్ రోడ్ లో ఉన్న హెచ్డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ బ్రాంచ్ మేనేజర్ నేవెళ్ల రాజు అండ్ సిబ్బంది మల్లేష్,నికిల్,హరిప్రసాద్,రమేష్,ఐలయ్య,రవితేజ,సాయితేజ,మహేష్ గణేష్ బృందం ఆధ్వర్యంలో శనివారం తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం చేశారు.ఆ క్రమంలో చూస్తే..ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నా ఆ రక్తనిధి కేంద్రంలో తల సేమియా వ్యాధితో బాధపడుతూ ప్రతినిత్యం వైద్య చికిత్సలు పొందుతున్నా చిన్నారులకు ఒక నెల రోజులు సరిపడే మందుల కోసం ఆరోజు పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసారు.ఆ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కె.భాస్కర్ రెడ్డి,రక్త నిధి కేంద్రం ఇంచార్జ్ వి.మధుసూదన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఎస్ నాగేందర్,కిషన్,తులసిమియా వ్యాధిగ్రస్తుల పిల్లలు,వాళ్లయొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అగ్రికల్చరల్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన దమ్మన్నపేట విద్యార్థి.

**రాజన్నసిరిసిల్ల/గంభిరావుపేట/జనవరి6(అక్షరం న్యూస్)**



ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ఆల్ ఇండియా అగ్రికల్చర్ స్టూడెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన రామ్ విలాస్ పాశ్వాన్ దమ్మనపేట్ గ్రామానికి చెందిన విస్లావత్ లోక్యా నాయక్ సత్తవ్వ గార్ల కుమారుడు.ఇతను %×జూా=%-భారత వ్యవసాయ పరిశోధన విద్యాలయం, న్యూఢిల్లీ లో పరిశోధనలను కొనసాగిస్తున్నాడు.ఇటివల నిర్వహించిన స్టూడెంట్ అసోసియేషన్ ఎన్నికలకి సంబంధించి అన్ని రాష్ట్రాల విద్యార్థుల నామినేషన్ కి రిటర్నిగ్ అధికారులు దరఖాస్తులకు అహ్వా నించడం తో అన్ని రాష్ట్రాల నుండి 304 మంది నామినేషన్ ఖగా.వారి యొక్క భవిష్యత్తు కార్యకలాపాలను మరియు వారియొక్క ఆలోచనలు పరిగణ చేసుకొని నామినేషన్ రిటర్నిగ్ అధికారులు మంచి ప్రతిభ కనబర్చిన రాంవిలస్ ఏన్నికయర్ మారుమూల గ్రామం నుండి ఒక గిరిజన బిడ్డ ఇంత మంచి పదవికి ఎన్నికవడతో కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు గ్యారంటీలకు మా ప్రభుత్వం అండగా ఉంది . ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**హనుమకొండ జిల్లా/ పరకాల నియోజకవర్గం/ అక్షరం న్యూస్:**
ప్రజాపాలన నిరంతర ప్రక్రియ అని, ఇక నుంచి నాలుగు నెలలకోసారి నిర్వహిస్తామని లబ్ధిదారులు ఎవరు అపోహలకు గురి కావద్దని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నాడు.ఆత్మకూర్ మండలం హౌజ్ బుజుర్గు, కామారం గ్రామాలలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన చివర రోజు సందర్భంగా జరిగిన గ్రామసభలలో పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నాడు.ఆయా గ్రామాలలో ప్రజా పాలన లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నాడు.

అనంతరం.ఎమ్మెల్యే గా గెలిసి మొదటి సారిగా గ్రామాలకు వచ్చిన శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిదులు,,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చిందని, ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారుగ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు చివరి రోజైన శనివారం వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నాడు.గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై ప్రతిపక్షాలు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నాడు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులున్నాఅధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రరజా ప్రతినిధులునాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించిన సర్పంచ్ స్రవంతి రుద్ర ప్రసాద్



వరంగల్ జిల్లా/ గీసుకొండ మండలం / అక్షరం న్యూస్ : చంద్రయపల్లి గ్రామంలో రిలీఫ్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈరోజు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది బిపి షుగర్ గుండె సంబంధించిన టెస్టులు నిర్వహించి వారి కి వారంనికి సరిపడా మెడిసిన్ కూడా ఇవ్వడం జరిగింది ఈరోజు కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్రప్రసాద్ మరియు వార్డు సభ్యుల హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ సునీత్ గోపి వేణు స్పందన విజయ సంపత్ కళ్యాణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నీటి సరఫరా పైపులైన్ పరిశీలన



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 6/అక్షరం న్యూస్**
:ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ప రిధిలోని పట్టణ ప్రజలకు తాగునీరు అం దించే పైప్ లైన్ లీకేజ్ అవడంతో మరమ్మ తుల కోసం పనులను ప్రారంభించారు శని వారం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ కమిషనర్ జీవన్ తోకలిసి ప నులను పరిశీలించారు ఆదివారం సాయం త్రం వరకు మరమ్మత్తు పనులు పూర్తయి యధావిధిగా పట్టణ ప్రజలకు నీటి సరఫరా జరుపబడుతుందని కమిషనర్ జీవన్ తెలి పారు మునిసిపల్ చైర్మన్ కుడుముల స త్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలోని గాంధీచౌక్ గాంధీనగర్ ఇంద్రనగర్ బిసి కా లనీలలో మంచి నీటి ఎద్దడి ఏర్పడిందని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్య క్రమంలో శ్రవణ్ కుమార్ పోచయ్య తదిత రులు పాల్గొన్నారు

## ధర్మరాజుకు ఘన నివాళులర్పించిన ప్రముఖులు



**భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ జనవరి.06/ అక్షరం న్యూస్**
సీనియర్ జర్నలిస్ట్ సుగుణ రావు తండ్రి ఇటీవలవ అనారోగ్య సమస్యలతో మరణించిన వార్త తెలిసిందే. శనివారం సుజాతనగర్ మండల పరిధిలోని సింగభూపాలెం లో ఏర్పాటు చేసిన ఆయన సంస్మరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. పాల్గొన్న వారిలో ప్రముఖ ప్రజా కవి జయరాజు ,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య,బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు మెడికేర్ అధినేత డాక్టర్ వి ఉపేందర్ రావు ,విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి కృష్ణయ్య ,పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య ,సింగరేణి ఏజిఎం గోనె శ్రీకాంత్,రోడ్లు భవనాల శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.భీమ్లా, మెరెడ్డి జనార్దన్ రెడ్డి ,సినీ గాయకులు మాఊరి మల్లేష్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి ,మండేవీర హనుమంతరావు,నాగ సీతారాములు, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ముస్తఫాచింతలపూడి రాజశేఖర్ , పెద్ద మల్ల నరేందర్ ,తెలంగాణ టుడే స్టేట్ బ్యూరో జేమ్స్ ఎడ్విన్, నమస్తే తెలంగాణ ఖమ్మంస్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ ,నమస్తే తెలంగాణభద్రాద్రి స్టాఫ్ రిపోర్టర్ వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎన్వి ఎల్ .భాష, వీటిఆర్ సిపీఎస్యు నాయకులు శ్రీనివాసరెడ్డి , రాజశేఖర్ , శశిధర్ , నాతో పాటు అనేకమంది ప్రముఖులు వారి కుమారులు సుగుణ రావు, సాంబశివరావు ,సురేష్ బాబులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహొూత్సవంలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి.



**హనుమకొండ జిల్లా/ పరకాల నియోజకవర్గం/ అక్షర న్యూస్:**
ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో పరమేశ్వర దివ్య శివలింగ సహిత గణపతి గ్రామదేవత యంత్ర,విగ్రహ ప్రతిష్ఠా మహొూత్సవంలోలి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నాడు.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాడు.ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డి కి వేద పండితులు ఘన స్వాగతం పలికారు.అనంతరం శాలువాతో సత్కరించి అశీర్వచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కలెక్టర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

### పాల్వంచలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ ప్రక్రియపై కలెక్టర్, రెవిన్యూ అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.06/ అక్షరం న్యూస్**
జిల్లా కలెక్టర్ ప్రియాంక అల జన్మదినం సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన మరియు నూతన సంవత్సర తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రాంబాబు, డిఆర్వో రవీంద్రనాథ్ తో సమావేశమయ్యారు. పాల్వంచ పరిధిలోని సర్వే నెం. 444, 817, 727, 999 తదితర నెంబర్ల పరిధిలో స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయిందని, దీంతో స్థల, గృహ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని , సాంకేతిక ఇబ్బందులను త్వరితగతిన అధిగమించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడంపట్ల అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంతోపాటు జిల్లాలోని పలు సమస్యలు, అంశాలపై చర్చించారు. ఇటీవల పేదలకు పంపిణి చేసిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్వాసితులకు కేటాయించిన స్థలాల కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలని, పెండింగులో వున్న ఆర్ఆర్ ప్యాకేజీలు ,ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తిచేసే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యం

### చుంచుపల్లి మండల పెనగడపలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు : నాగా సీతారాములు



**భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి/ జనవరి.06/ అక్షరం న్యూస్**
తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో శనివారం చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామంలో జరిగింది. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రజల అందిస్తున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో ఉండే నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఏ పథకానికి ఎవరు అర్హులవుతారో పరిశీలించి ఆ పథకాన్ని ప్రజలకు అందిస్తామని, ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అలాగే వైద్య ఖర్చులకు 5 లక్షలు సరిపోవని ఆరోగ్యశ్రీ క్రింద పది లక్షలకు పెంచామన్నారు. ఈకార్యక్రమములో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీంపాషా, స్థానిక నాయకులు ఆకిరెడ్డి వెంకన్న, కట్టా.శ్రీకాంత్, తిప్పన.రాము, నీడాల సుధాకర్, మన్నే శ్రీనివాస్, భద్రరావు, ఉదయ్, వెంకయ్య, శ్రీను, రహీం,సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామంలో అయోధ్య రామ అక్షింతలు వితరణ



**కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 06 (అక్షరం న్యూస్)**
శ్రీ అయోధ్య భవ్య రామ మందిర్ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలు, కరపత్రాలు, చిత్రపటం వితరణ కార్యక్రమాని మల్లాపూర్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అక్షింతల వితరణ కమిటీ పర్యవేక్షణ అధ్యక్షులు బోనాల మోహన్ మాట్లాడుతూ అయోధ్యలో జనవరి 22 న బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశంలోని ప్రతి ఇంటికి అయోధ్య శ్రీరామ క్షేత్ర ట్రస్ట్ అక్షింతలను అయోధ్య నుండి ప్రతి పట్టణానికి, గ్రామానికి పంపిణీ చేశారని అన్నారు.శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట తర్వాత అక్షింతలు ప్రతి ఒక్కరూ తల పైన వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజాపాలనలో 9021 ధరఖాస్తులు

### రేషన్ కార్డుల కోసం1194 ధరఖాస్తుల స్వీకరణ

### కమిషనర్ జి.వెంకటనారాయణ



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి6, (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరుగ్యారెంటీ పథకాలలో భాగంగా గత ఏడాది డిసెంబరు 28 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలో 9021 దరఖాస్తులను సంబంధిత అధికారులు స్వీకరించారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఆ ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాల కోసం పట్టణ మున్సిపాలిటీలోని సంబంధిత వార్డుల్లో గల ప్రజలు ప్రతిరోజు వాళ్ల యొక్క వార్డులోని ముఖ్యమైన ప్రదేశాలకు చేరుకొని అక్కడ వాళ్ల యొక్క దరఖాస్తులు చేసుకున్నారు.అలాగే రేషన్ కార్డుల కోసం1194 దరఖాస్తులు కూడా స్వీకరించినట్లు పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ జి.వెంకటనారాయణ ప్రకటించారు.కాగా ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం 6:00 వరకు ఆ ప్రజా పాలన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

## ప్రజాపాలన కార్యక్రమం 8 రోజులలో 3,22,501 గృహాల నుండి 3,33,370 దరఖాస్తులు స్వీకరణ

**-గ్రామసభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు యొక్క సమాచారాన్ని ఆన్లైన్ లో నిక్షిప్తం..**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ పియాంక ఆలా...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జనవరి 6/అక్షరం న్యూస్ :**
ప్రజాపాలన కార్యక్రమం 8 రోజులు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ పియాంక అల హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6 తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించామని ఈ మహొూన్నత కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణకు జిల్లాలోని 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీల పరిధిలో ప్రజాపాల గ్రామసభలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజా పాలన గ్రామసభలు నిర్వహణపై గ్రామ, గ్రామాన, మున్సిపల్ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు అందచేనట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దరఖాస్తులు అందజేశారని ఆమె చెప్పారు. ప్రజా పాలన గ్రామసభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు యొక్క సమాచారాన్ని ఆన్లైన్ లో నిక్షిప్తం చేస్తున్నట్టు చెప్పారు. డేటా నమోదు ప్రక్రియపై ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చామని, మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు అలాగే మండల ప్రత్యేక అధికారులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పారదర్శకంగా నమోదు చేస్తున్నట్లు ఆమె సూచించారు. గ్రామ సభలు నిర్వహణ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం ద్వారా క్షేత్రస్థాయిలో మంచి స్పందన వచ్చినట్లు చెప్పారు. 481గ్రామ పంచాయతీలు,104 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి 322501 గృహాల నుండి 333370 దరఖాస్తులు స్వీకరించిన ట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం : కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్


**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 06/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. శనివారం విద్యానగర్ కాలనీలో శనివారం సిసి రోడ్డు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటో వార్డులో ఎల్లవేళలా ప్రజలతో మమేకమై వారి వారి అవసరాలను వీలునంత వరకు అన్ని సమస్యలు విడుదలవారీగా తీరుస్తున్నామని అన్నారు. ఒకటో వార్డులో ముఖ్యంగా మంచినీటి సమస్య చాలా ఎదుర్కొంటున్నారని, ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో మేయర్ మహేంద్ర గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు కుమార్, మహేందర్, రాము, మదర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవకుడిగా పని చేస్తా..

అప్పుల రాష్ట్రాన్ని గట్టేక్కిస్తాం..
విద్యుత్ ఉత్పత్తి పెంచి వెలుగులు పంచుతా..
తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడమే ఇందిరమ్మ ప్రజా పాలన లక్ష్యం..
ప్రశ్నించే వాడిగా... పాలించే వాడిగా..
ఏ పదవి చేపట్టిన వన్నె తెచ్చాను..
మధిర అంటే నాకు ప్రాణం..
మధిర అభివృద్ధికి నిరంతరం పని చేస్తా..
మధిర ప్రజలు తలెత్తుకునేలా పాలన చేస్తా..









**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్)**

ప్రజలు ఇచ్చిన అధికారంతో విర్ర వీగకుండా వెన్నులో భయం పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు సేవకుడిగా పని చేసి అప్పుల రాష్ట్రాన్ని గట్టేక్కిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాత్రి మధిర నియోజకవర్గ కేంద్రంలోని రెడ్డి గార్డెన్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పక్షాల పార్టీల నాయకులు శాలువాలు కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. రాష్ట్ర ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, మధిర ప్రజలు తలెత్తుకునే విధంగా పరిపాలన చేస్తానని హామీ ఇచ్చారు. 10 ఏండ్లు పరిపాలన చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అధోగతి పాలు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పని చేస్తానని అన్నారు. గత
బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల 1.10 లక్షల కోట్ల రూపాయల రుణాలతో ఉన్న విద్యుత్ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కావలసిన మార్గాలు అన్వేషణ చేస్తున్నట్లు చెప్పారు. సింగరేణి బొగ్గు గనుల సంస్థను బతికించుకొని వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికీ ఉద్యోగులకు రెండవ తారీఖున జీతాలు ఇచ్చిన ప్రభుత్వం తమదన్నారు. రాష్ట్ర అప్పుల పాలైనప్పటికీ తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమించి సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులు, ఇతను వనరులను రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లి సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే ఆరు గ్యారంటీల హామీల అమలు లక్ష్యమని వివరించారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి నిష్ణాతులతో మాట్లాడడానికి తనకు ఎలాంటి భేషజాలాలు లేవని, రాజ్యాంగం, ఫెడరలిజం స్ఫూర్తితో రాష్ట్రానికి రావలసిన ఆదాయ వనరులను కేంద్రం నుంచి రాబట్టుకోవడానికి ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్ర విభజన చట్టాల హామీలు అమలు కోసం కేంద్రానికి విన్న విస్తామని ఇందులో ఎలాంటి
భేషజాలాలకు పోమన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు తప్పా.., ఇప్పుడు పాలన, అభివృద్ధి తమకు ముఖ్యమన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం అందరి సమిష్టి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ నా కోసమే ఏర్పాటు చేశారని ప్రతి పౌరుడు అనుకోవాలని, ఆ దిశగా తమ పరిపాలన సాగుతుందని వివరించారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా నిండని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని బి ఆర్ ఎస్ నాయకులు విమర్శలు చేయడం అవివేకమన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేని నాటి అసమర్థ బిఆర్ఎస్ నాయకుల మాటలు వింటుంటే నవ్వాలా? ఏడ్వాలా? అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా మా పార్టీ కండువాలు వేసుకుంటేనే మా పార్టీ జెండాలు పట్టుకుంటేనే ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పమని, ఆరు గ్యారెంటీలను రాజకీయాలకు అతీతంగా అందరికీ ఇవ్వడమే ఇందిరమ్మ ప్రజాపాలన లక్ష్యం అని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను లబ్ధి పొందే విధంగా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశా నిర్దేశం చేశారు.

మధిర అంటే నాకు ప్రాణం..
రాజకీయంగా జన్మనిచ్చినటువంటి మధిర నియోజకవర్గం అంటే నాకు ప్రాణమని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించి పని చేస్తానని భట్టి విక్రమార్క చెప్పారు.
ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట చేసిన పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది అంటే మధిర ప్రజలు ఇచ్చిన శక్తి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడానికి ఉపయోగపడింది అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా, వేదింపులకు, బెదిరింపులకు భయపడకుండా పది సంవత్సరాలు కడుపులో పెట్టుకొని చూసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు చెప్పారు. మధిర అభివృద్ధి కోసం ఓట్లు వేసి ఆశీర్వదించిన పెద్దలకు, మొట్ట మొదటిసారి ఓటు వచ్చి అభివృద్ధికే పట్టం కట్టిన యువతీ యువకులు అందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కావలసిన ప్రణాళికలు తయారుచేసి నియోజకవర్గం లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. భూమి లేకుండా రెక్కల కష్టం మీద ఆధారపడి బతుకుతున్న పేదల బిడ్డలు ఉన్నత చదువులు చదువుకోవడానికి పునాదులు వేస్తానని వివరించారు. నియోజకవర్గంలో చదువుకున్న బిడ్డలకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమల ఏర్పాటుకు నాంది పలికినట్లు వివరించారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పారిశ్రామిక వాడలుగా మార్చుతున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువతీ యువకులు పరిశ్రమలు పెట్టుకునే విధంగా ప్రోత్సహిస్తానని ఇతర ప్రాంతాల పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మధిర నియోజకవర్గాన్ని హెల్త్ హబ్బుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ప్రతి మండలంలో ఇంగ్లీష్ మీడియం లో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న కలలను నిజం చేయడంతో పాటు వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కంకణ బద్ధులమై పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## మంత్రి పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయం ప్రవేశ పూజలు



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 6/ అక్షర న్యూస్ :/
తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయం ప్రవేశ పూజలు శనివారం జరిగాయి. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతా విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. మంత్రి పొంగులేటి నేతృత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించేలా ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజక వర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి చావా శివ రామకృష్ణ నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి
మద్ది వీరారెడ్డి బైరు హరినాథ్ బాబు సర్పంచ్ లు శివా రెడ్డి మద్ది కిషోర్ రెడ్డి అజ్మీరా అశోక్ నాయక్ కొప్పుల చంద్ర శేఖర్ సుదాగని ఉపేందర్ మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి జూకూరి గోపాల్ రావు కొంగర జ్యోతిర్మయి ఉమ్మినేని కృష్ణ యడవల్లి ముత్తయ్య బజ్జూరి వెంకట్ రెడ్డి హాఫీజుద్దీన్, యడవల్లి రాంరెడ్డి బారి వీరభద్రం మదాసు ఉపేందర్ ఇందుర్తి వెంకట్ రెడ్డి లెనిన్ సర్పంచ్ ఖాదర్ బాబా నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవింద రావు శాఖమూరి రమేష్ కుక్కల హనుమంత రావు వెన్నపూసల సీతా రాములు ప్రతాపనేని రఘు యాదాల లింగయ్య మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి ని సన్మానించిన మహమ్మద్ జావిద్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 6/ అక్షరం న్యూస్ :/
మధిర నియోజకవర్గ సన్మాన సభ కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు శాలువా కప్పి సన్మానించిన ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.

## ఓటర్ల సవరణ కు ఈ నెల 22వ వరకు దరఖాస్తు చేయడానికి అవకాశం :

**-ఐదు నియోజకవర్గాలలో 9,72,858 మంది ఓటర్లు...**
**-ఫిబ్రవరి 8వ తేదిన తుది ఓటరు జాబితాను ప్రకటిస్తాం..**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ పియాంక ఆలా...**



భద్రాద్రిజిల్లా /కొత్తగూడెం/జనవరి 6/అక్షరం న్యూస్ :
ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రొఫార్మాలో తెలియచేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాలలో మొత్తం 972858 మంది ఓటర్లు న్నట్లు ఆమె చెప్పారు. 474520 మంది పురుషులు, 498290 మంది స్త్రీలు, 48 మంది థర్డ్ జండర్స్, ఎన్నారైలు 53 మంది, సర్వీస్ ఓటర్లు 728 మంది ఉన్నట్లు చెప్పారు. ముసాయిదా ఓటరు జాభితాను ప్రతి ఓటరు పరిశీలించి ఈ నెల 22వ వరకు దరఖాస్తు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు ఆక్షేపణల అబ్యంత రాలపై ఈ నెల 22వ వరకు దరఖాస్తు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. నిర్దేశించిన గడువులోగా వచ్చిన అబ్యంతరాలను క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి ఫిబ్రవరి 2 వరకు పూర్తి చేసి ఫిబ్రవరి 8వ తేదిన తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని చెప్పారు.

## ఆరు గ్యారంటీల ప్రజాపాలనలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే.నాయిని రాజేందర్ రెడ్డి






**హనుమకొండ జిల్లా / పశ్చిమ నియోజకవర్గం / కాజీపేట/ అక్షరం న్యూస్ :**
అర్హులైన దరఖాస్తులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి.. కాజీపేట 63 డివిజన్ వాటర్ టాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్య నాయిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన పథకాలను పొందడానికి ఈ సభలను నిర్వహించడం జరుగుతుందని 63 డివిజన్ వాటర్ టాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేద వారికి సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్ట్రము దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా మెరుగైన రాజీవ్ ఆరోగ్య శ్రీ పతాకాన్ని కూడా అమలు చేసామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేస్తోందని, ప్రజలకు హామీనివ్వడం జరిగంది. గత పదేళ్ళలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.ప్రజలకు చేరువగా పాలనన అందించడానికి తెలుంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టటబడి ఉంది. అందుకే ప్రభుత్వం "ప్రజా పాలన" కార్యక్రమాలను చేపడుతుంది, రాష్ట్రంలోని నిజమైన లబ్దిదారులకు దశల వారీగా, నిర్ణీత కాల వ్యవదిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మరియు ఆరు గ్యారంటి నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, 62 వ డివిజన్ కార్పొ రేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాజీపేట తహశీల్దార్ భావుసింఘ్ మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, సుంచు అశోక్, టిపీసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, మహమ్మద్ అంకుష్, క్రాంతి భరత్, డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, పాలడుగుల ఆంజనేయులు, షేక్ అజ్గర్, కొండా శివ, టిపిసిసి ఎస్.సి. డిపార్ట్మెంట్ కొ-ఆర్డినేటర్ మోసెస్ పాల్ ఆనంద్ కుమార్ (ఎం.పి ఆనంద్) బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి : ఏసీఎఫ్ బీజేఎంసీ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 06/ అక్షరం న్యూస్ : బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రహదారిపై చెత్త వేయడాన్ని నివారించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజెయంసీ సభ్యులు వినయ్ రెడ్డి, నదీమ్, నరేందర్ బాబులు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెత్త వేయకుండా వేసిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు. ఈ విషయంపై ప్రత్యేకంగా చేత్త వేసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన తరలించాలని కమిషనర్ ను కోరారు. చేత్త వేసే వారిని గుర్తించి శాఖా పరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## వట్టినాగులపల్లిలో అక్షింతలను పంపిణీ చేసిన బక్కని సాయికుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 06/ అక్షరం న్యూస్ : అయోధ్య రాముడి ఆశీస్సులు సకల జనులపై ఉండాలని బక్కని సాయికుమార్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగుల పల్లి లో అయోధ్య రాముడు అక్షింతలు గ్రామ ప్రజలకు అందరికీ ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ సింగ్, మన్నె సురేష్, కార్తిక్, వేణు, డీ రాజు, బాబ్లు, బక్కని తన్వేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షింతల పంపిణీలో పాల్గొన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 06/ అక్షరం న్యూస్ : అయోధ్య రాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ అన్నారు. మైలార్దేవ్ పల్లి డివిజన్ మార్కండేయ నగర్ కాలనీలో శ్రీరాముని అక్షింతల పంపిణీని ఇంటింటికి తిరుగుతూ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ , దేవాలయ ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి సూర్యనారాయణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడం రమేష్, కోటా శ్యాం కుమార్, శిరం దాస్ నరేందర్, వర్కల చందు, తిరుర్ నగర్ లక్ష్మణ్, నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, భాష, కృష్ణ, గంజి యాదగిరి, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్ బాధ్యతల స్వీకరణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 6 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల నూతన తహసిల్దార్ గా రోకుల ప్రవీణ్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో చీఫ్ సూపరిండెంట్ గా పనిచేస్తూ భీమదేవరపల్లి మండల తహసిల్దార్ గా బదిలీపై వచ్చారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మండలంలో ఉన్న భూ సమస్యలను ఉన్నతాధికారుల సహకారంతో పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన వెంకట భాస్కర్ పరకాలకు బదిలీ పై వెళ్లారు.

## రఘునాథపల్లి సర్పంచ్ సస్పెన్షన్... ఉప సర్పంచ్‌కు తాత్కాలిక భాధ్యతలు



**జనగామ జిల్లా/రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్), జనవరి 6:** రఘునాథపల్లి సర్పంచ్. సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ ను సస్పెన్షన్ చేస్తు జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ (పంచాయతీ విభాగం ) కార్యాలయం అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్ సస్పెన్షన్ చేయడంతో పాటు ఉప సర్పంచ్ యాద రాములుకు తాత్కాలికంగా సర్పంచ్ భాధ్యతలు అప్పగించేటట్లు కలెక్టర్ పంచాయతీ విభాగం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్ 18 డిసెంబరు 2023న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో పోలీసులు అతనిని అరెస్టు చేయగా, జనగామ జిల్లా కోర్టు మొదటి శ్రేణి జడ్జి 12 రోజుల పాటు రిమాండ్ విధించిగా అతను జనగామ సబ్ జైలు లో ఉన్న విషయం విదితమే. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం- 2018 సెక్షన్ 277 ప్రకారం పబ్లిక్స్ సర్వెంట్ ఎవరైనా 48 గంటలు అంటే రెండు రోజుల కంటే ఎక్కువ కాలం జైలు శిక్ష అనుభవిస్తే వారిని విధుల నుంచి తప్పించాల్సిందేనని చట్టం. స్పష్టం చేస్తుంది. దీంతో పోకల శివకుమార్ 12 రోజుల పాటు జనగామ సబ్ జైలులో ఉన్నందున కలెక్టర్ కార్యాలయం, పంచాయతీరాజ్ విభాగం అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పెండింగ్ చలాన్లపై రాయితీ జనవరి 10 వరకే వాహనదారులు వినియోగించుకోగలరు

**- రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్ద పల్లి/ జనవరి 6/అక్షరం న్యూస్:** వాహనదారులకు ముఖ్య గమనిక పెండింగ్ చలాన్ లపై రాయితీ జనవరి 10 వరకు మాత్రమే ఉందని వాహనదారులు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని మీ వాహనాలపై పెండింగ్ చలాన్ లు క్లియర్ చేసుకోవాలని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వాహనదారులకు ప్రభుత్వం వారు వాహనాల మీద ఉన్నటువంటి పెండింగ్ చలాన్ లపై రాయితీ అవకాశం జనవరి 10 వరకు ఇవ్వడం జరిగింది.ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ వాహనాలపై ఉన్న చలాన్స్ క్లియర్ చేసుకోండి. ద్విచక్రవాహనాలు మరియు ఆటో లపై వాహనాలపై 80% రాయితీ కలదు.నాలుగు చక్రాలు లేదా అంత కన్నా పెద్ద వాహనాల పై 60% రాయితీ అవకాశం కలదు.ఆర్టీసీ వాహనాల పై 90% రాయితీ పొందగలరన్నారు.వాహనాలపై పెండింగ్ చలాన్స్ తెలుసుకోవడం కొరకు గూగుల్ లో పబ్లిక్ వ్యూ(Public view) అని టైప్ చేసి అందులో మీ వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ ని ఎంటర్ చేయడం ద్వారా మీ వాహనం పై వున్న పెండింగ్ చలాన్స్ వివరాలు వాటి పై వచ్చు రాయితీ వివరాలు అన్ని తెలుస్తాయి.

పేటీఎం ఫోన్ పే గూగుల్ పే టీఎస్ ఆన్లైన్ మీసేవ, మొదలగు ఆన్లైన్ సర్వీస్ ల ద్వారా మీ పెండింగ్ చలానాలు చెల్లించవచ్చును.ప్రభుత్వం కల్పించిన ఈ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా నిర్లక్ష్యం చేసినట్లయితే జనవరి 11వ తేదీ తర్వాత పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించడమే కాకుండా పోలీస్ వారు తనిఖీ చేయు సమయంలో మీరు ఇబ్బంది పడవలసి వస్తుంది. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చెల్లించండి. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండండి అని సీఐ తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం: తాసిల్దార్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 06(అక్షరం న్యూస్ ):** గత 9 రోజులుగా మండలంలోని 22 గ్రామాలలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ప్రజా పాలన కార్యక్రమానికి అశేష స్పందన వచ్చిందని శనివారం తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక తాసిల్దార్ బి యాకన్న మీడియా తో మాట్లాడుతూ ప్రజల నుండి అనేకమైనటువంటి అర్జీలను స్వీకరించడం జరిగిందని ఆర్ గ్యారంటీ పథకాల అమలకు ఇతర సమస్యలపై గ్రామస్థాయిలో గ్రామసభలు పెట్టి ప్రజలకు అవసరమైన దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ప్రజలు తమ పనులను వదిలిపెట్టి కార్యాలయాల వెంట తిరగకుండా అధికారులే గ్రామ సభను బట్టి పనులు పూర్తి చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం ఉంటుందని తాసిల్దార్ బి యాకన్న అన్నారు

# తెలంగాణ కళాకారుల కలలను గుర్తించండి.. కళాకారుల కలలకు ప్రాణం పొయ్యండి...!

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 06 (అక్షరం న్యూస్):** తెలంగాణ కళాకారులు ఐక్య కార్యాచరణ సమితి వేములవాడ నియోజకవర్గ కళాకారులు శనివారం మధ్యాహ్నం( మూడు గంటలకు) సమావేశం కళా సంస్థల ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేయనైనది. కళాకారులు తమ తమ గీతాలను, గేయాలను, నాటక ప్రదర్శనలను వినిపించారు, ప్రదర్శించారు. అనంతరం టీ.జే.సీ కళాకారులు కమిటీ చైర్మన్ యెల్ల పోశెట్టి. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను విస్మరించకుండా కళాకారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రాష్ట్ర ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తించి మేనిఫెస్టోలో ప్రకటించడం చాలా సంతోషం. అలాగే ఈ ఉద్యమంలో పాల్గొని, కేసులు ఉన్న వారికే కాకుండా రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను కూడ గుర్తించి ఉద్యమా పోరాట స్వాతంత్ర సమరయోధులుగా అర్హులైన వారిని గుర్తించి ఉద్యమ పోరాట కళాకారులందరినీ జిల్లా కేంద్రం నందు 250 చదరపుగజాల స్థలం ఇవ్వాలని, కళాకారులకు నెలకు గౌరవ వేతనం 20వేల రూపాయలు ఇచ్చి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యెల్లా పోశెట్టి ,బొడ్డు రాములు, సావనపల్లి శ్రీనివాస్ ,వారాల దేవయ్య ,కనపర్తి హనుమాడ్లు,వనం రాజయ్య మారం ప్రవీణ్, గంగా శ్రీకాంత్, దొంగరి లక్ష్మిరాజం, బుర్రి శంకరయ్య, మాన్వాడ లక్ష్మీనారాయణ వెంపటి సంతోష్ కుమార్, బిల్లా వెంకట నరసయ్య, మొగిలోజి లక్ష్మిరాజ్యం తదితర కళాకారులు పాల్గొన్నారు..



# వీరభద్రుడి కల్యాణానికి రాండి...





**- మంత్రులకు కల్యాణ మహోత్సవ ఆహ్వానం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 6 (అక్షరం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతులకు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను ఆలయ ఈవో కిషన్ రావు శనివారం అందించారు. 2024 బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 10న జరగబోవు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణానికి రావాలని ఆహ్వానించారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, కాజిపేట్ ఏసీపి డేవిడ్ రాజు లను సైతం కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు. ఆలయ ఈవో కిషన్ రావు తో పాటు అర్చకులు శ్రీకాంత్, వీరభద్రయ్య, శివకుమార్, శరత్ చంద్ర, సంజీవరావు ఉన్నారు.

# "చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకం"

**- రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించి, కొత్తగా మరో రెండు రైళ్లు నడిచే విధంగా చూడాలి**
**- కొత్తగూడెం అభివృద్ధికి బృహత్ ప్రణాళిక రూపొందించండి**
**- ఎమ్మెల్యే కూనంనేని ని కలిసి వినతిపత్రం అందించిన వ్యాపారులు,వ్యాపార సంఘం నాయకులు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.06/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం పట్టణంలో చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని, మారుతున్న స్థానిక వ్యాపారుల మనుగడ కోసం ఓ బృహత్తర ప్రణాళిక రూపొందించాలని కొత్తగూడెం పట్టణ చిరు వ్యాపారులు ,వ్యాపార సంఘాలు కన్వీనర్ మొరిశెట్టి భవాని ప్రసాద్, తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు, ఆన్లైన్ వ్యాపారాల వల్ల కొత్తగూడెం పట్టణంలో స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతో%శీ%దని, కొత్తగూడెం భవిష్యత్తు బాగుండాలంటే కొత్తగూడెం పట్టణ సుందరీకరణ చేపట్టడంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ కు రాకపోకల సాగించే వారికోసం గతంలో రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించి, కొత్తగా మరో రెండు రైళ్లు నడిచే విధంగా చూడాలని కోరారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న 4 ప్రధాన రహదారులను డబుల్ లైన్ రోడ్లుగా మార్చి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కూరగాయల మార్కెట్, ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్స్ మార్కెట్ లను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇండస్ట్రియల్ పార్క్, ఐటి హబ్ ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని , శిథిలావస్థకు చేరిన సింగరేణి సంస్థకు చెందిన కాంప్లెక్స్ ల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని , తద్వారా కొత్తగూడెంలో వ్యాపారాలు విస్తరించేందుకు, పట్టణం మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి ఓ బృహత్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే కూనంనేనిని కోరారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన వారిలో కొత్తగూడెం స్థానిక వ్యాపార సంఘం సభ్యులు అబీద్ హుస్సేన్, పల్లపోతు శ్రీనివాసు (వాసు), గునిపాటి ఆనంద్, మొరిశెట్టి నరసింహారావు, హన్స్ రాజ్ జకోటియా, అనూప్ ఖండేల్వాల్, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారెంటీలను పక్కా అమలు చేస్తాం..

**- నిరంకుశ పాలనను గద్దతించాం...**
**- ప్రజా పాలన ఏర్పాటు చేశాం**
**- ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కాలేదు**
**-గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసింది**
**- ప్రతి హామీని అమలు చేస్తాం**
**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ /చిగురుమామిడి/జనవరి 06 అక్షరం న్యూస్:** ప్రజా ధనాన్ని లూటీ చేసి 9 సంవత్సరాలు నిరంకుశ పాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిని ప్రజల సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలోకి తిసుకువచ్చామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం చిగురుమామిడి మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో దానిని జీర్ణించుకోలేక పోతుంది. ఆ అక్కస్సుతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తుంది. ఈ ప్రభుత్వాన్ని 420 అని విమర్శిస్తుంది.కాని అసలైన 420 పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. గత పాలనలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వీలు లేకుండా పోయింది. నిర్బంధ పాలన సాగించింది. ప్రజా సమస్యలను పక్కకు పెట్టి దోపిడి పాలనకు తెరతీసింది. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు అక్రమ సంపాదనను సంపాదించుకొని.. రాష్ట్ర ప్రజల పైన ఏడు లక్షల కోట్ల అప్పుల భారం మోపింది. ధనిక రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా మార్చింది. కానీ మా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పారదర్శక పాలన అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు చేసినా కాంగ్రెస్ పార్టీ చెప్పిన ప్రతి వాగ్దానాన్ని అమలుపరుస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండే ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టామన్నారు.దానికి నిదర్శనంగా ఇచ్చిన 6 గ్యారంటీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచి అమలుపరుస్తున్నామన్నారు. మిగిలిన హామీలను నెరవేర్చడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ వాటిని అమలు పరచడానికి ప్రభుత్వం సిద్ధపడుతుందని తెలిపారు. చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు కార్యకర్తలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి, గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం లంబాడి పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, గ్రామ సర్పంచ్ నా గెల్లి వక్కల తో కలిసి ప్రారంభించారు. మండలానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ ,డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, నాయకులు హాయ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి భారతీయ దేవి, పూదారి వేణు, ఎనగందు లక్ష్మణ్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలో ముందుండే మన చారిటబుల్ ట్రస్ట్..

- ఆపదలో ఉన్న బాధితుడికి ఆర్థిక సహాయం




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 06 (అక్షరం న్యూస్):** తన కొడుకును కాపాడేందుకు మీ వంతు సహాయం అందించుమని మన చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా తప్పకుండా ఆర్థిక సహాయం అందజేస్తామని బాధితుడికి బాసటగా నిలుస్తామన్న మన చారిటబుల్ ట్రస్ట్. వివరాల్లోకి వెళ్తే వులిసే నిహాల్ తండ్రి చందు వెంకట్రావు పేట గ్రామానికి చెందిన తన కొడుకు నిహాల్ లివర్ మార్పిడి (ప్లాంటేషన్) ఆపరేషన్ కొరకై 44 లక్షలు వైద్య ఖర్చుల కొరకై అత్యవసరం పడింది. బాధితుడు ప్రస్తుతం హైదరాబాద్, బంజారాహిల్స్ రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నిన్న ఒక్కరోజే 5 లక్షల రూపాయలు హాస్పిటల్ ఖర్చు అయినవి. మన చారిటబుల్ ట్రస్ట్ 7,500 రూపాయలు ఆర్థిక సహాయ%శీ% అందించి తన కొడుకుని కాపాడిన వారమవుతారని తన కన్నీటి రోదనను పేగు బంధాన్ని కాపాడాలని కోరారు. వారి కుటుంబ సభ్యుల ఆవేదనను అర్థం చేసుకుని వారికి మన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగినది.

## దరఖాస్తులను ఆన్‌లైన్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న తాసిల్దార్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 06(అక్షరం న్యూస్):** శనివారం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న తాసిల్దార్ బి యాకన్న డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ అనిల్ కుమార్ ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు

## డిప్యూటీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్ శని వారం రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు ని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం, బనిగేడ్లపాడు లోమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## శరవేగంగా కొత్తకొండ జాతర పనులు

- భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు: ఈవో కిషన్ రావు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 6 (అక్షరం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈనెల 10న స్వామి వారి కళ్యాణం తో ప్రారంభమయ్యే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. ఆలయ ఆవరణలో కరెంటు స్తంభాల మరమ్మత్తులు, స్నాన ఘట్టాల ఏర్పాటు, స్వామివారి దర్శనానికి ప్రత్యేక ద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు.

# మంత్రి పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు..





**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్) కూసుమంచి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు శనివారం జరిగాయి. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతా విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. మంత్రి పొంగులేటి నేతృత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించేలా.. ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజక వర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , చావా శివ రామకృష్ణ, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, బైరు హరినాథ్ బాబు, సర్పంచ్ లు గోనె భుజంగ రెడ్డి, శివా రెడ్డి, కె.వి. చారి, మద్ది కిషోర్ రెడ్డి , అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్ర శేఖర్, సుదాగని ఉపేందర్, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, కొంగర జ్యోతిర్మయి, ఉమ్మినేని కృష్ణ, యడవల్లి ముత్తయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, హఫీజుద్దీన్, యడవల్లి రాంరెడ్డి , బారి వీరభద్రం, మదాసు ఉపేందర్, ఇందుర్తి వెంకట్ రెడ్డి , లెనిన్ , సర్పంచ్ ఖాదర్ బాబా, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవింద రావు, శాఖమూరి రమేష్, కుక్కల హనుమంత రావు, వెన్నపూసల సీతా రాములు, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనతో ప్రజల వద్దకు ప్రభుత్వం

- రాష్ట్రంలో ఇప్పటివరకు కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ : కొత్వాల

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.06/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఇచ్చిన హామీల అమలుకుగాను ప్రజాపాలనతో ప్రభుత్వాన్ని, అధికారులను ప్రజల వద్దకు తీసుకువచ్చారని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రజాపాలన సభల చివరి రోజున, పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని, పాయకాలు యానంబైలు (పుల్లాయిగూడెం) గ్రామాలలో జరిగిన ప్రజాపాలన సదస్సులను కొత్వాల సందర్శించారు. దరఖాస్తులు అందజేయ వచ్చిన ప్రజలతో కొత్వాల ముచ్చటించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, తెలంగాణ అబివృధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం, 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. ప్రజాపాలన సభలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల చెంతకు ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని, రాష్ట్రంలో ఇప్పటివరకు కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయని, ఇకపై ప్రతి నాలుగు నెలలకోసారి ప్రజాపాలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కనకదుర్గ, ఏఓ శంభో శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ




డైరెక్టర్ యర్రంశెట్టి మధు, నాయకులు శెట్టిపల్లి తిరుపతయ్య, కట్టా సోమయ్య, పైడిపల్లి మహేష్, గండు భరత్, వుండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో అక్రమ పత్తి కొనుగోలు



- కేంద్రాలకు అధికారులు అండదండలు..
- ప్రభుత్వ అదయంకు గండి..పట్టించుకుని మార్కెట్ అధికారులు..
- కొనుగోలు కేంద్రాల పై ఎందుకు అంత ప్రేమ..

**ఖమ్మం/తల్లాడ జనవరి 6 (అక్షరం న్యూస్):** అధికారుల అండదండలతో అక్రమ పత్తి కొనుగోళ్లు కేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు, ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న తల్లాడ లో కొత్తగూడెం వెళ్ళే రహదారి వెంబడి నిబంధనలకు విరుద్ధంగా సుమారు 25 మంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మార్కెట్ కు రావలసిన ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అనుమతులు తీసుకున్న ముగ్గురి పాటు మరికొంత మంది సుమారు 25 అక్రమ కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు లేకపోలేదు. పర్యవేక్షించవలసిన జిల్లా అధికారులు, వైరా వ్యవసాయ మార్కెట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. వీరి వ్యవహారి శైలిపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .పర్యవేక్షించవలసిన జిల్లా మార్కెటింగ్ అధికారి తనకేమీ పట్టనట్టు నామమాత్రపు చర్యలు చేపట్టి నోటీసులు ఇచ్చి ఆ నోటీసులపై ఎలాంటి రిప్లై లేకపోయినా వారిపై చర్యల చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు రహదారి పక్కన దర్జాగా పత్తి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుంటే అధికార యంత్రాంగానికి కనిపించడం లేదా అధికారుల నిర్లక్ష్యం వలనే మార్కెట్ కి రావలసిన ఆదాయానికి గండిపడుతుంది. జిల్లా కలెక్టర్ సారు తల్లాడలో ఏర్పాటు చేసిన అనుమతి లేని పత్తి కొనుగోలు కేంద్రాలపై దృష్టి సాధించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ ఎన్నిక




**ఖమ్మంరూరల్/ఖమ్మంటౌన్/ జనవరి 6/ అక్షరం న్యూస్:** నగరంలోని కొత్త బస్టాండ్ అడ్డా 2 ప్రాంతంలో INTUC ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిలో యూనియన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, అడ్డా కమిటీ సభ్యులు ఇలా మొత్తం 12 మందిని ఎన్నుకున్నారు. కమిటీ ప్రెసిడెంట్‌గా K.రంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా P.నవీన్ ఏకగ్రీవంగా ఇనాన్మస్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి విప్లవ, జిల్లా కమిటీ నగర కమిటీ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ప్రెసిడెంట్ , వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ .. అడ్డాలో ఏమైనా సమస్యలు ఎదురైతే కమిటీ సభ్యులతో పాటు తాము కూడా అందుబాటులో ఉంటూ అనునిత్యం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లు తమ కిరాయిలు జాగ్రత్తగా తోలుకునే విధంగా పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని అడ్డ సభ్యులందరికీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో కట్టెకోలకు సాహితీ పురస్కారం




**- అంతర్జాతీయ తెలుగు సభలలో అభినందనలు...**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్ ):** ప్రముఖ సాహితీవేత్త కట్టెకోల చిన నరసయ్యకు సాహితీ పురస్కారం లభించింది. శనివారం రాజమండ్రిలో జరిగిన 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో ఈ సత్కారం లభించింది. ప్రముఖ గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజమండ్రిలోని గైట్ కళాశాలలో జనవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో పలు ప్రక్రియల నిర్వహణలో భాగంగా శుక్రవారం, శనివారాలలో నిర్వహించిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో కట్టెకోల కవితను, గజల్ ను ఆలపించి నందుకుగాను ఆయనను ప్రశంసిస్తూ సాహితీ కార్యక్రమాల జాతీయ సమన్వయకర్త ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, సహ సమన్వయకర్తలు కొత్తగూడెం రాజేష్, పద్మజ, శ్యామల సాహితీ పురస్కారాన్ని, ప్రశంశా పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా పలువురు ప్రముఖుల నుండి ఆయన ప్రశంసలు అందుకున్నారు.

# శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రాముని మహాకలష శోభాయాత్ర




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 6/అక్షరం న్యూస్:** గోదావరిఖని హనుమాన్ నగర్ లోని మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో శనివారం కోదండ రామాలయం నుండి శ్రీ రాముని రథం ని మంగళ హరతులతో ఎదురుకొని హనుమాన్ నగర్ ఆంజనేయ స్వామి టెంపుల్ వరకు మహిళల కోలాటం తో "మహాకలష శోభాయాత్ర" నిర్వహించారు.దానిలో భాగంగా తదుపరి హనుమాన్ దేవాలయం వేదపండితులు గోవర్ధనగిరి మధుసూదనాచారి కళశ పూజ నిర్వహించిఆశీర్వాదం అందించారు.
దైవ సంకల్పం వలన అయోధ్య లో రామాలయం మన కళ్ళ ముందే నిర్మాణం జరుగుతుంది.దేశం అంతా పండగ చేసుకోవాల్సిన విషయం.బాల రాముడి దగ్గర పూజ చేసిన అక్షింతలు దేశం లో ప్రతి ఇంటికి చేర వేయాలని శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించి దేశం అంతా ప్రతి ఇంటికి అక్షింతల వితరణ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ శ్రీ గుర్రాల శ్రీధర్,ఎండి పిల్లి రవి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుదరి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్, పందిర్ల శ్యాంసుందర్,గడ్డం శ్యామ్,మామిడి సత్యం,నిట్టూరి జీవన్ బాబు,అయోధ్య రవి,పైడిపల్లి రామ్మూర్తి, కొండపర్తి లింగన్న,విశ్వాస్,రూపేంద్రమ్,కోమలమహేష్
వెంకన్న,రమేష్,శ్రీనివాస్,రఘు,ప్రశాంత్,అజయ్,రమ్య యాదవ్,స్వప్న తదితరులు పాల్గొన్నారు కోలాటాలు శోభయాత్ర నిర్వహించారు.



## వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ వారి హెచ్చరిక...!



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ ప్రజలకు హెచ్చరిక. డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ ప్రజలు వారి యొక్క వ్యవసాయ పొలాల వద్ద మరియు మరికొంతమంది వేటగాళ్లు కరెంటు తీగలు అమర్చి వన్యప్రాణుల మృతికి కారకులు అవుతున్నారు. ఇట్టి చర్యల వలన అమాయక ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం మరియు రుద్రంగి మండల మానాల గ్రామ శివారుణ కొంతమంది వన్యప్రాణుల కోసం ఏర్పర్చిన కరెంటు తీగలకు ఇద్దరు వ్యక్తులు మరణించినారు. దీనికి సంబంధించి వీరిపై కేసు నమోదు చేసి పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించడం జరిగింది. కాబట్టి ప్రజలు కానీ మరియు వేటగాళ్లు గాని వన్యప్రాణులు కొరకు కరెంట్ తీగలు ఏర్పాటు చేయడం, మరియు వన్యప్రాణుల ప్రాణాలు తీయడం కూడా చట్టరీత్యా నేరం. కావున ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. డి.ఎస్.పి నాగేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్ మాతృమూర్తి మృతి పట్ల ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్ ):** ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కె. శ్రీనివాస్ మాతృమూర్తి కండ్లకుంట రంగనాయకమ్మ శనివారం తెల్లవారుజామున కన్నుమూయడం పట్ల బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి , వారి బంధు, మిత్రులకు , శ్రేయోభిలాషులకు ఎంపీ నామ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రంగనాయకమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థి%శీ%చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. శ్రీనివాస్ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు.

## పేదరిక నిర్మూలన-సామాజిక బాధ్యత

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి..**



**భద్రాద్రికొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 6/అక్షరంన్యూస్ :** ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగ పేదరికానికి దూరంగ జీవించగలుగుతారాని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. శనివారం అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్, పాల్వంచలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికఆధాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం ను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కొరకు ప్రభుత్వాలు పాటు పడాలని అని అన్నారు. కార్యక్రమం అనంతరం అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ జెల్ శిరీష, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ భరత్ కృష్ణ, కాలేజ్ డైరెక్టర్ టి.అవని, కరెస్పాండెంట్ డి.రామారావు, పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఈవో రజని కుమారి, లైన్స్ క్లబ్ ట్రెజరర్ ఎండి రంజాన్ అలీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, న్యాయవాది మెండు రాజమల్లు కళాశాల విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు.

## రోగులకు అందుబాటులో ఆశా కార్యకర్త విజయలక్ష్మీ



**ఖమ్మం/తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్):** తల్లాడ పట్టణానికి చెందిన ఆశ వర్కర్ రాయల విజయలక్ష్మి రోగులకు అందుబాటులో ఉంటున్నారు. ఆశావర్కర్ గా ఎస్ ఎస్సీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీలో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యపరంగా రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలిగినప్పటికీ వారికి ఆసరాగా ఉంటూ మందులను (టాబ్లెట్లను) పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల నేపథ్యంలో ఇటీవల చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో కూడా క్షేత్రస్థాయిలో పనిచేశారు. రోగులకు ఏ సమస్య అనారోగ్య పరంగా ఉన్నప్పటికీ వెంటనే మందులు పంపిణీ చేయడం వారికి అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. పోలింగ్ బూత్ లెవెల్ వర్కర్ గా, ఆశ వర్కర్ గా, ప్రభుత్వ పథకాలు చేపడితే ఆ కార్యక్రమాలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందిస్తున్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో కుక్కల స్వైర విహారం




**- కుక్కల దాడిలో 63సం నర్సయ్య అనే వృద్ధుడికి తీవ్రగాయలు ,ఆస్పత్రికి తరలింపు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.06/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటి పరిధిలోని 26వ వార్డు లో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేశాయి. కుక్కలు విపరీతంగా ఉన్నాయి చిన్న పిల్లలు బయటికి వచ్చేందుకు భయపడుతున్నారు అని చెప్పిన పట్టించుకునే నాథుడే లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇంతకు ముందు కూడా ఎంతో మంది కుక్క కాటు కు గురై తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రుల పాలవడం జరిగిందని ఐనా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. తాజాగా శనివారం 63సం చింతల బాల నర్సయ్య అనే వృద్ధుడు పని నిమిత్తం వెళ్లి వస్తున్న క్రమంలో ఆయనపై ఒక్కసారిగా 12నుంచి 16 కుక్కలు దాడి చేయగా చేతిని ,కాళ్లపై విపరీతంగా కొరకడం తీవ్ర రక్త స్రావం అయి గాయపడ్డ నర్సయ్య ను స్థానికులు రక్షించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇకనైనా కుక్కల భారీ నుంచి వార్డు ప్రజలను రక్షించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

**అధికారులు దృష్టి సారించాలి**



కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి ,కుక్కల దాడిలో గాయపడ్డ ఎంతో మంది పిల్లలు, పెద్దలు, ఇప్పటి వరకు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. పిచ్చి కుక్కల నివారణకు మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను కోరుతున్నాను.

**- ఎం.డి.దావూద్ యూత్ కాంగ్రెస్ నేత**

## గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనకై అవగాహన సదస్సు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 6/అక్షరం న్యూస్:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన కై వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.గోదావరిఖని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తుల శ్రీనివాస్ రావు ఏసిపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై అవగాహన సదస్సు లో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గల యువకులు కార్మికులు గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించుటకు అలవాటు పడగా వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గల యువకులు గంజాయి,ఇతర మత్తుమదార్థాలు సేవించి వారి జీవితాలు నాశనం చేసుకోవద్దని గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించిన క్రమంలో నేరాలు ప్రవృత్తి పెరుగుతుంది అందువలన వాటికి దూరంగా ఉండాలని యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గోదావరిఖని ఒకటవ పట్టణ పరిధిలో ఎవరైనా నిషేధిత గంజాయి గానీ ఇతర మత్తు పదార్థాలు అమ్మడం గాని కలిగి ఉండడం గానీ సరఫరా చేయడం గాని చేసిన వారి మీద ఉంచి వారిపై చట్టే రీత్యా కఠిన చర్య తీసుకుంటూ పీడియాక్ట్ లు నమోదు చేయడం



జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.ప్రమోద్ రావు,ప్రసాద్ రావు,ఇన్స్పెక్టర్ 2 ఎస్ఐ సుగుణాకర్ పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్స్ చేయించుకున్న వృద్ధులకు ఫ్రూట్స్ బ్రెడ్ పంపిణీ..




**ఖమ్మం/ వైరా జనవరి 6 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ కంటి హాస్పిటల్ వైరా నందు ఆపరేషన్ చేయించుకున్న 10 మంది వృద్ధులకు ఫ్రూట్స్ మరియు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, గంగవరపు కిషన్, యనమది శ్రీను, కె గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డేమాన్‌లో శనీశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు

- పరమశివునికి రుద్రాభిషేకాలు



**నాగర్ కర్నూల్ జనవరి 6(అక్షరం న్యూస్):** బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మార్గశిర మాసం శనివారం దశిమి శ్రీ సార్థా సప్త జేష్ట మాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తుల జన్మ రిత్యా,గోచార రీత్యా గ్రహదోషాలు తొలగుటకు,శని గ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వుల నూనె, జిల్లేడుపూలు, జమ్మి ఆకులతో ఈరోజు పూజించారని అన్నారు. పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అనంతరం మహా గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిద ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జమున నుండి స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు,అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ సర్పంచ్ వంగ సుదర్శన్ గౌడ్ ,ఆలయకమిటీ సభ్యులు,వీరశేకర్, ప్రభాకర్,పుల్లయ్య, ,ఆలయఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్ ,జయంత్,సాయి,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాలలో ఐదవ తరగతి లో ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు..

- పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల.రమణ



**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్):** తెలంగాణా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్.సి,బి.సి,ఎస్.టి గురుకుల పాఠశాలలలో ప్రవేశానికి ఫిబ్రవరి 11 న జరుగు ఐదవ తరగతిలో ప్రవేశమునకు జరుగు ఉమ్మడి ప్రవేశ పరీక్ష (వి – టీజీ సెట్ ) గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి, వి–టిజి సెట్ కన్వీనర్ డా. నవీన్ నికోలస్ గారు ప్రకటించారని ప్రోగ్రసీవ్ పేరెంట్స్ లీగ్(పి.పి.ఎల్) రాష్ట్రఉపాధ్యక్షులు పప్పుల.రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాల్లోని వసతి, సదుపాయాలు మరియు సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించుటయే కాక విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఆసక్తి ఉన్న రంగాలలో శిక్షణ ఇప్పించి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని నేడు గురుకులాల్లోని విద్యార్థులే రాష్ట్ర,దేశ క్రీడల్లో రాణిస్తున్నారని అంతేకాక కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెడికల్, ఇంజనీరింగ్ లలో అత్యధిక సీట్లు సాధించడమే కాక దేశంలోనే ప్రతిష్టాత్మకమైన అజిమ్ ప్రేమజి,ఢిల్లీ మరియు సెంట్రల్ యూనివర్సిటీ లలో సీట్లు సాధించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ పేద విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని కోరారు వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 45678, %ష్ఘ్.స్త్రవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ%, సంప్రదించాలని కోరారు.

## "ప్రజాపాలన"లో 15897 దరఖాస్తులు




**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 6 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే 5 గ్యారంటీలకు గాను "ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. శనివారం నాటికి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసినట్లు ఎంపీడీవో ఎల్. భాస్కర్ తెలిపారు. ఈ మేరకు భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 22 గ్రామాల నుంచి ప్రజా పాలన కార్యక్రమంలో 15897 దరఖాస్తులను స్వీకరించి, ఆన్లైన్లో నమోదు చేసినట్లు ఎంపీడీవో వెల్లడించారు. అత్యధికంగా ముల్కనూర్ గ్రామం నుండి 2923, అత్యల్పంగా బొల్లోనిపల్లి, విశ్వనాథ కాలనీ గ్రామాల నుండి 183 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అత్యధికంగా ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది.

# రాష్ట్ర చరిత్రలోనే ప్రజాపాలన గొప్ప కార్యక్రమం..





- సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్

**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ప్రజా పాలన కార్యక్రమం ఎంతో గొప్పదని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు, గొల్లగూడెం సర్పంచ్ నారపోగు వెంకట్ అన్నారు. శనివారం తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమం చివరిరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో పథకాల కోసం ప్రజలు కార్యాలయాలు చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేసేవారని గుర్తుచేశారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటికి దరఖాస్తులను పంపించి వాటిని పూర్తి చేసి అధికారులే వచ్చి తప్పుపోప్పులను సరిచేసి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం రాష్ట్రంలో కాదు దేశంలో కూడా ఎక్కడా లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలకు ప్రతిఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ విసనపల్లి ఏసమ్మ, వైస్ సర్పంచ్ మనేమ్మ, మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి కేశవరెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలే..

- నగర ప్రముఖులు మన్నేపల్లి సంజయ్...

ఖమ్మం/తల్లాడ జనవరి 6( అక్షరంన్యూస్)



ప్రతి నెలా తప్పకుండా గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని నగర ప్రముఖులు మన్నేపల్లి సంజయ్ తెలిపారు.శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బివికె) ఆధ్వర్యంలో బిపి, షుగర్ , ఫిట్స్ మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సంజయ్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి
అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో మరింతగా వైద్య సేవలు అందించడం కోసం ప్రయత్నాలు చేయాలని, ఈ ఉచిత క్యాంపు నిర్వహణకు తమ సంస్థల నుంచి హార్దిక సహకారం అందిస్తామని సంజయ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, పలు ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి.సుబ్బారావు , జెట్ల రంగారావు బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివ నారయణ రామారావు, పి వాసు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , అరుణా, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టండి...

- పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్





**ఖమ్మం/ తల్లాడ జనవరి 6 (అక్షరంన్యూస్):** పేద, బడుగు, బలహీనవర్గాలకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు.
స్థానిక ఖమ్మం నగరంలోని రమనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి డి ఎస్ యు జిల్లా జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ప్రారంభానికి ముందు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ అమరవీరులకు సంతాప తీర్మానం ప్రకటించారు. ఆనంతరం నివాళ్లు అర్పించడం జరిగింది.

పిడి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ శాస్త్రీయ భావజాలాన్ని చోపించేటువంటి పాఠ్యాంశాలను తొలగించి, ఆశాస్త్రీయ భావజాలంతో కూడిన మత చాందస భావాలతో కూడిన పాఠ్యాంశాలను విద్యార్థులకు చెప్పించడం ఎంతవరకు సమంజసంమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులను కేటాయించకుండా యూనివర్సిటీ గ్రాండ్స్
విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు ఉన్నత చదువులకు ప్రోత్సాహంగా ఇచ్చే మౌలానా ఆజాద్ ఫెలోషిప్ సైతం ఎత్తివేసిందని వారు విమర్శించారు.
మాజీ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల
అశోక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారిచే విధంగా వ్యవహరిస్తుందన్నారు. అందులో భాగంగానే భారత న్యాయ చట్టాల పేరుతో మనువాద భావజాలాన్ని తీసుకువచ్చారన్నారు. భారత రాజ్యాంగా న్ని మార్చేటువంటి పుత్రెలకు వ్యతిరేకంగా విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, జిల్లా ఉపాధ్యక్షులు దీపిక, నవీన్, సహయ కార్యదర్శి కిరణ్, కోశాధికారి లక్ష్మణ్, నాయకులు కరుణ్, శ్రీకాంత్, శశి, చంద్రశేఖర్, శ్రీకాంత్ , గురు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ప్రజాపాలన గ్రామసభలు

- పారదర్శకంగా గ్యారెంటీ పథకాలు అందిస్తాం
- పెనగడప ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే : కూనంనేని



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ జనవరి.06/ అక్షరం న్యూస్ :** కొత్త ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని, వారి స్థితిగతులు మారేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామపంచాయతి ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్రామసభ, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రతి దరఖాస్తు విలువైనదని, ఎంతో ఆశతో ప్రజలు చేసిన ధరఖాస్తులని నిర్లక్ష్యం చేయకుండా డేటాబేసులో నమోదు చేయాలనీ సూచించారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి వివక్షత ఉండబోదని, పథకాల పంపిణి పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయని, స్వీకరణ కార్యక్రమం తుదిదశకు చేరుకుందని అన్నారు. సభలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి, సహకరించిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. అనివార్య పరిస్థితిలో దరఖాస్తు చేసుకేలేని పేదలకు తొలివిడతలో అవకాశం ఇచ్చేవిధంగా ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. సభలో అగ్రికల్చరల్ ఏవో రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి హనుమంతు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, ఎంపీటీసీ అచ్చ నాగమణి, ఉప సర్పంచ్ కట్ట సంతోష్, స్థానికులు నీడల సుధాకర్, మన్నే వీరభద్రరావు, కట్ట ఉదయ్, ఏ వెంకన్న, రాము, శ్రీకాంత్, దాసరి సన్నీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.